జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 15, జులై 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం

చంద్రబాబుతో జరిగిన భేటీలో

ఇదే చర్చించాం...

◆ మహారాష్ట్ర సీఎం ట్వీట్

ముంబయి/అమరావతి,మహానాడు:
ముంబై పర్యటనలో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహారాష్ట్ర సీఎం ఏక్ నాథ్ షిండేతో మిగతా.. 2లో

కార్పొరేట్ కల్చరే.. కొంప ముంచింది!

- పార్టీని ఐప్యాక్‌కు అప్పగించి ముంచేశారు
- వారికున్న రాజకీయ అనుభవం ఏమిటి?
- పదవుల కోసం ఆ ప్రతినిధులు బేరాలు పెట్టారు
- తమ నివేదికలు మంత్రులకూ ఇచ్చేవారు
- నామినేటెడ్ పదవుల్లో ఎమ్మెల్యేల పాత్ర లేకుండా చేశారు
- ఐప్యాక్‌ను నమ్మి నిండా మునిగిపోయాం
- వైసీపీని ఐ ప్యాకే నిలువునా ముంచేసింది
- జగన్‌పై ఎమ్మెల్యేలు తిరుగుబాటు చేయాలనుకున్నారు
- కానీ టీడీపీకి అప్పుడు బలం లేక మౌనం
- తమను పట్టించుకోని జగన్ అహంకారంపై ఆగ్రహం
- గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో ఎమ్మెల్యేలే జగన్‌ను వెన్నుపోటు పొడిచారా?
- జగన్‌కు బుద్ధి రావాలనే వ్యూహాత్మకంగా పనిచేశారా?
- ఎమ్మెల్యేలకు విలువ లేకుండా చేశారు
- గత ఎన్నికల్లో పీకే చేసిందేమీలేదు
- అప్పటికే బాబు సర్కారుపై ప్రజావ్యతిరేకత
- పీకే హామీల సలహాలు కలసివచ్చాయంతే
- జగన్‌పై ఏ ఒక్క నేతకూ గౌరవం లేదు
- రెడ్లు కూడా జగన్‌పై మండిపడేవారు
- ఓటమిపై జగన్‌కు ఓ మాజీ మంత్రి నివేదిక?
- సహచరులు, ఓడిన ఎమ్మెల్యేలతో అభిప్రాయసేకరణ
- కార్పొరేట్ పాలిటిక్స్‌కు ఓటమి గుణపాఠం
- కార్పొరేట్ కంపెనీలను నమ్ముకుంటే పార్టీల కథ ముగిసినట్లే

(మార్తి సుబ్రహ్మణ్యం)

ఇప్పుడు రాజకీయాలంతా కార్పొరేట్ మయం. జెండా పట్టుకునే కార్యకర్తతో పనిలేదు. స్టేజీ నుంచి జనాలను తీసుకురావడం వరకూ.. అభ్యర్థుల ఎంపిక నుంచి ప్రచారం వరకూ.. ఓటరు స్లిప్పులు-పాంప్లెట్ల పంపిణీ-సోఏల్‌మీడియా ప్రచారం వరకూ.. గెలిచిన తర్వాత ఎవరికి పదవులు ఇవ్వాలని నిర్ణయించే స్థాయి నుంచి, ఏ మీడియాకు ఎన్ని ప్రకటనలివ్వాలని నిర్దేశించే వరకూ.. ఏ నాయకుడు ఎక్కడ ఏం మాట్లాడాలో ప్రసంగపాఠం రూపొందించడం నుంచి.. ఏ అభ్యర్థి దగ్గర ఎంత తీసుకోవాలని నిర్ణయించేవరకూ.. రాజకీయ పార్టీలకు దిశానిర్దేశం చేస్తున్నది కార్పొరేట్ సలహా సంస్థలే.

నిజానికి వీటికి ఎలాంటి పూర్వ రాజకీయ అనుభవం ఉండదు. పక్క రాష్ట్రంలో వీరి ఫార్ములా మిగతా.. 2లో

151 మంది బలంతో అసెంబ్లీలో అడుగు పెట్టిన వైసీపీ ఘోర పరాజయానికి కార్పొరేట్ కల్చరే కారణమా? ఎమ్మెల్యేలు, నాయకులను పక్కనపెట్టి కార్పొరేట్ కంపెనీకి పట్టం కట్టడమే జగన్ ఓటమికి కారణమా? ఎవరినీ కలవాల్సిన పనిలేదన్న అహంకారమే.. నాడు జగన్‌పై ఎమ్మెల్యేల తిరుగుబాటు ఆలోచనకు బీజం వేసిందా? నామినేటెడ్ పదవులను కూడా కార్పొరేట్‌కు అప్పగించిన వైనమే, జగన్‌పై తిరుగుబాటు ఆలోచనకు ప్రాణం పోసిందా? అప్పట్లో టీడీపీకి సరైన బలం లేకనే వారి ఆలోచన అక్కడితో ఆగిపోయిందా? పైన బీజేపీ దన్ను ఉందన్న ముందుచూపుతోనే ఎమ్మెల్యేలు మౌనం వహించారా? గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ ఓటమికి సొంత పార్టీ ఎమ్మెల్యేలు-నేతలే సహకరించారా? ఆ ఎన్నికల్లో ఓడితే జగన్ నేలమీదకు వస్తారన్నదే వారి వ్యూహమా?

జగన్ నియంతృత్వానికి విసిగిపోయిన వైసీపీ అగ్రనేతలే జగన్-సీఎంఓపై మీడియాకు లీకులిచ్చారా?.. అవును. ఇదంతా మనం మనుషులం అన్నంత నిజమేనంటూ.. వైసీపీ సర్కారులో మంత్రిగా పనిచేసి, ఇప్పటికీ చురుకుగా ఉన్న ఓ మాజీ మంత్రి తన పార్టీ అధినేత జగన్‌కు ఇచ్చిన నివేదిక అంటే మీరు నమ్ముతారా?.. నమ్మితీరాలి. ఎందుకంటే.. నాటి వైసీపీ ఎమ్మెల్యేలు, అప్పటి తన సహచర మంత్రులతో ఓటమి తర్వాత అభిప్రాయసేకరణ చేసిన సదరు మాజీ మంత్రి, తన పార్టీ అధినేతకు ఇచ్చిన నివేదిక అది!

పార్టీ జెండా మోసే కార్యకర్తలు, నేతలను మరగుజ్జులను చేసి, రాజకీయాల్లో కార్పొరేట్ కల్చర్ బలంగా నాటుకుపోతున్న ఈ కాలంలో.. దానివల్ల వైసీపీ అనే ఒక రాజకీయ వటవృక్షం ఎలా నేలకూలిందో స్పష్టం చేసిన సదరు మాజీ మంత్రి నివేదిక.. ఆధునిక రాజకీయపార్టీలను, అవుట్‌సోర్సింగ్ సిస్టమ్‌తో నడిపించాలనుకుని... కార్పొరేట్ దిశకు తీసుకువెళుతున్న పార్టీలకు ఓ హెచ్చరిక. మరో కనువిప్పు.

టీడీపీ నేతలపై చంద్రబాబు ఆగ్రహం!

అమరావతి, మహానాడు:
నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై నేతలపై నమోదు చేసిన కేసుల వివరాలు ఇప్పటికీ ఇవ్వకపోవడంపై సీఎం చంద్రబాబు నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. పలుమార్లు రాష్ట్ర పార్టీ కార్యాలయం నుంచి సమాచారం ఇచ్చినా కొంతమంది స్పందించకపోవడంపైఆయన అసహనం వెలిబుచ్చారు.

ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... నిర్లక్ష్యం వీడి ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యేలు, ఎంపీలకు సూచించారు. రాష్ట్ర ప్రజల, కార్యకర్తల సమస్యలు తెలుసుకునేందుకు లోకేష్ నిర్వహిస్తున్న ప్రజా దర్బార్‌ను తన నివాసంలోనే ఏర్పాటు చేశామని అన్నారు. ప్రతి శనివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నేను స్వయంగా వివరాలు అడిగి తెలుసుకుంటున్నాను. అనేకమంది కార్యకర్తలు మాపై కేసులు ఉన్నాయంటూ ఫిర్యాదు చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

పార్టీ కార్యకర్తల చిన్నచిన్న సమస్యలు కూడా తెలుసుకోపో వడంపై అసహనం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో చురుగ్గా పాల్గొంటున్న ఐటిడిపి, సోషల్ మీడియా వాళ్ళ వద్ద వివ రాలు ఉంటాయి వారి వద్ద నుంచి అనేక సమస్యలను సేకరిం చండి. మనం చేసే ప్రతి అభివృద్ధి కార్యక్రమానికి సోషల్ మీడియా, ఐటిడిపి,వాళ్ల సహకారంతో ప్రజల్లో, పార్టీ కార్యకర్తల్లో గుర్తింపు వచ్చే విధంగా చేసుకోవాలని సూచించారు.

బందరులో కలవరం

- మగబిడ్డ అపహరణ
- గంటల్లోనే దొంగ పట్టివేత
- నర్సు వేషంలో ప్లాన్
- ఆధునిక టెక్నాలజీతో.. పోలీసులు పట్టివేత
- సిబ్బంది నిర్లక్ష్యంపై మంత్రి ఆగ్రహం

3 లో

ప్రభుత్వ కార్యక్రమాలకు

ఆర్డీటీ సహకారం

- ఉపాధి, స్కిల్ డెవలప్మెంట్ కోసం ఉమ్మడి ప్రణాళిక
- గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన
- మహిళా సాధికారతకి ఆర్డీటీ ఎనలేని కృషి
- విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌తో ఆర్డీటీ నిర్వాహకులు మాంఛో ఫెర్రర్

ఉండవల్లి,మహానాడు:
ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలకు తమ వంతు సహకారం పూర్తిగా అందిస్తామని ఆర్డీటీ (రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్) నిర్వాహకులు మాంఛో ఫెర్రర్ తెలిపారు. ఉండవల్లి నివాసంలో మిగతా.. 2లో

- 34 స్థానాల్లో విజయభేరి
- ముగ్గురు మంత్రులున్నా పలికే దిక్కులేదు
- పవన్ దగ్గరకు వెళ్లలేని పరిస్థితి
- దుర్గేష్ దగ్గర అంతా జనసైనికులే
- వాసంశెట్టికి తమ్ముళ్లెవరో తెలియని విచిత్రి
- ఆయన దగ్గర పాత వైసీపీ నేతలదే హవా
- జిల్లా అధ్యక్షుల మౌనవ్రతం
- అసలు ఆఫీసులకే రాని నైరాశ్యం
- పార్టీలో ఏ హోదా లేకున్నా అన్నీ తానై 'సాన' పడుతున్న నేత
- విజయవాడ నోవాటెల్‌లో అడ్డా
- ఎమ్మెల్యేలతో భేటీ స్థాయికి ఎదిగిన వైనం
- ఎవరికి చెప్పుకోవాలో తెలియక తమ్ముళ్ల తకరారు
- ఉభయ గోదావరి జిల్లాల్లో తమ్ముళ్ల తంటాలు

గోదారి తమ్ముళ్లది రాదారేనా?

(మార్తి సుబ్రహ్మణ్యం)

ఏపీలో ఉభయ గోదావరి జిల్లాలు కూటమికి 34 సీట్లు కట్టబెట్టాయి. అధికార వైసీపీని ఊడ్చిపారేసి కూటమికి అధికారం కట్టబెట్టిన జిల్లాలవి. రాష్ట్రంలో టీడీపీ బలంగా ఉన్న ఆ రెండు జిల్లాలు, ఇప్పుడు కార్యకర్తలను పలకరించే దిక్కులేని అనాథగా మారాయి. సొంత పార్టీ అధ్యక్షులు అసంతృప్తితో ఇంటికే పరిమితమయితే.. కూటమిలోని జనసేన మంత్రుల వద్ద తమ్ముళ్లకు ప్రవేశం లేని దుస్థితి. మిగతా.. 2లో

విజయసాయిరెడ్డితో నాకు సంబంధం అంటగట్టడానికి సిగ్గులేదా?

3 లో

- నేను ప్రస్తుతం సుభాష్‌తోనే ఉన్నా
- సుభాష్‌తో ఇష్టపూర్వకంగానే నా రెండో పెళ్లి
- నా క్యారెక్టర్‌పై మచ్చ వేయడానికి మదన్ మోహన్‌కు సిగ్గులేదా?
- మ్యూచువల్ డైవర్స్‌కు మదన్ మోహన్, నేను దరఖాస్తు చేసుకున్నాం
- ఆయన వయసుకు అయినా గౌరవం ఇవ్వరా?
- ఆడపిల్లను ఇలా వేధించడం మీకు భావ్యమేనా?

- రాచకొండలో మరో ఫిల్మ్‌సిటీ
- పౌరుషానికి, పోరాటానికి మారుపేరు గౌడన్నలు
- ప్రభుత్వ భూముల్లో తాటి, ఈత చెట్లు పెంచేలా చర్యలు
- మీ పిల్లలను ఉన్నత చదువులు చదివించండి
- త్వరలోనే హయత్ నగర్‌కు మెట్రో
- ఫామ్ హౌస్‌లో ఉన్నోళ్లను నేను అడుగుతున్నా... మీరేం తెచ్చారు? డ్రగ్స్, గంజాయి తప్ప!
- అబ్దుల్లాపూర్5మెట్‌లో "కాటమయ్య రక్షణ కవచం" పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- గౌడన్నలతో సహపంక్తి భోజనం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, మంత్రులు

న్యూయార్క్‌తో పోటీ పడేలా

మహేశ్వరంలో అద్భుత నగరం

అబ్దుల్లాపూర్‌మెట్,మహానాడు:
ఆనాడు కాంగ్రెస్ అధికారంలోకి రావాలని గౌడన్నలు ఎంతో ప్రచారం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే బలహీనవర్గాల గౌరవం పెరుగుతుందని గౌడన్నలు ప్రచారం చేశారు. పౌరుషానికి, పోరాటానికి మారుపేరు గౌడన్నలు. కులవృత్తులకు చేయూత అందించడానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఎవరెస్టు ఎక్కిన వారి అనుభవం గౌడన్నల రక్షణకు ఉపయోగపడింది. వారిని నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా... బలహీన వర్గాల మిగతా.. 2లో

గొప్పోడి లగ్గానికి గొప్ప గిఫ్టులు

- రూ. 2 కోట్ల వాచీ గిఫ్ట్‌గా ఇచ్చిన అనంత్ అంబానీ
- షారూఖ్, రణ్‌వీర్ తదితరులకు గిఫ్ట్‌గా ఇచ్చిన అనంత్ అంబానీ
- లగ్జరీ వాచీలకు పేరెన్నికగన్న అడమోర్స్ పిగ్యుట్
- వాచీలతో ఫొటోలు,వీడియోలకు పోజులు

7 లో

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
2
డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 15, జులై 2024

కార్పొరేట్ కల్చరే.. కొంపముంచింది!

(మొదటిపేజీ తరువాయి..)

పనిచేసింది కాబట్టి ఈ రాష్ట్ర రాజకీయాలను కార్పొరేటీకరణ చేయాలన్న మతిలేని తపన. వీటిలో పనిచేసేది నిరుద్యోగ ఎంబీఏ యువకులు. భారత రాజకీయాలను అమెరికా మాదిరి చేయాలన్నది ఈ సంస్థల తపన. కానీ మన దేశంలో కార్యకర్తలు ఆత్మగౌరవం కోరుకుంటారన్న విషయం ఈ కంపెనీలకు తెలియదు. కార్యకర్తలు , మానవ-ఆత్మీయ సంబంధాలు మాత్రమే కోరుకుంటారన్న సంగతి వారికి తెలియదు. ఆ అసంతృప్తి ఆగ్రహంగా మారి, పాలకుల పతనాన్ని శాసిస్తుందన్న విషయం వారికి అస్సలు తెలియదు. మన ముందున్న ఐదేళ్ల టీడీపీ కూడా అలాగే చేసి, దెబ్బతినపట్టే వైసీపీ అధికారంలోకి వచ్చింది.

ప్రశాంత్‌కిశోర్ అనే బిహార్ రాజకీయ సర్వే బేహారీని నమ్మి.. ఆ తర్వాత ఆయన సృష్టించి వదిలేసిన ఐ ప్యాక్ అనే కార్పొరేట్ సంస్థ చేసిన సిఫార్సులు జగన్‌రెడ్డి గుడ్డిగా ఫాలో అయి బొక్కబోర్లా పడ్డారట. ఇది ఎవరో చెప్పిన మాట కాదు. జగన్ సర్కారులో కొన్నేళ్లు మంత్రిగా పనిచేసి, పవన్-బాబును చెడామడా తిట్టిన ఓ మాజీ మంత్రి.. తన బాసు జగన్‌కు, 17 రోజుల పాటు స్వయంగా తన పార్టీ ఎమ్మెల్యేలతో జరిపిన అభిప్రాయసేకరణ అనంతరం ఇచ్చిన నివేదిక ఇది.

151 సీట్లతో గద్దెనెక్కిన వైసీపీ ఓటమికి.. కేవలం కార్పొరేట్ రాజకీయమే కారణమని, ఓ మాజీ మంత్రి తన పార్టీ అధినేత జగన్‌కు నివేదిక సమర్పించినట్లు సమాచారం. పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులను ఏమాత్రం గౌరవించకుండా.. ఏపీ గురించి ఏమాత్రం తెలియని, కనీసం తెలుగు కూడా రాని ఐ ప్యాక్ ఇచ్చిన సలహాలు, సూచనలే వైసీపీని కొంప ముంచాయని ఆయన తన నివేదికలో పేర్కొన్నారు.

రాజకీయ నాయకులు గౌరవం కోరుకుంటారని, కానీ గత ఐదేళ్ల జగన్ పాలనలో అది లోపించిందని, అందుకే వారిలో నిర్లిప్తత-నైరాశ్యం ఆవహించిందని ఆ మాజీ మంత్రి తన నివేదికలో కుండబద్దలు కొట్టినట్లు తెలుస్తోంది. రాష్ట్ర నైసర్గిత స్వరూపం-భాష-ఆయా ప్రాంత ప్రజల ఆలోచనలు ఏమాత్రం తెలియని ఒక ఉత్తరాది సంస్థకు, పార్టీ పెత్తనం అప్పగించడం వల్లే మీతోపాటు, మేమూ మునిగిపోయాయమని ఆ నివేదికలో స్పష్టం చేశారట. అత్యంత విశ్వసనీయ సమాచారం ప్రకారం, ఆ మాజీ మంత్రి జగన్‌కు ఇచ్చిన నివేదికలో ఏం చెప్పారంటే... పార్టీకి పెట్టనికోట అనుకునే రెడ్లు, జగన్ వైఖరిపై పూర్తి వ్యతిరేకత వ్యక్తం చేశారు. జగన్ చుట్టూ ఉన్న నలుగురైదుగురు రెడ్లు మినహా, మొత్తంగా కులానికి జరిగిన ప్రయోజనం ఏమీ లేదు. గ్రామాల్లో పెత్తనం చేసే రెడ్లను, వాలంటీర్ల వ్యవస్థతో అనామకులను చేశారు. రెడ్డినేతలు చేసిన పనులకు బిల్లులకు డబ్బులివ్వలేదు. ఫలితంగా జగన్ వల్ల తాము పరువు పోగొట్టుకున్నామన్న అసంతృప్తి ఏర్పడింది. రెడ్ల పార్టీగా ముద్ర పడటమే తప్ప, రెడ్లకు లాభం లేదన్న భావన బలంగా పాతుకుపోయింది.

ఇక ఐప్యాక్‌కు పెత్తనం పార్టీ కొంప పూర్తిగా ముంచింది. ఐప్యాక్‌లో పనిచేసే పైస్థాయి వారికి తెలుగురాదు. ఇక్కడి రాజకీయాలు తెలియవు. వారి అవసరాలు తెలియవు. వారంతా గ్రామాల్లో సాక్షి -ఎన్టీవీ-టీవీ9 గ్రామీణ విలేకరులపై ఆధారపడి నివేదలిచ్చారు. జిల్లాల్లో సాక్షి స్టాఫ్ రిపోర్టర్ల నివేదికలు పట్టించుకోలేదు. ఎవరికి ఏ పదవులివ్వాలి? ఏ గ్రామాల్లో రోడ్లు వేస్తే ఓట్లు వస్తాయి? అన్న నివేదికలే తప్ప, కింది స్థాయి కార్యకర్త మనోగతం తెలుసుకునే ప్రయత్నం చేయలేదు.

చివరకు ఐప్యాక్ ప్రతినిధులను సంతృప్తిపరిస్తే చాలన్న భావన ఏర్పడింది. ముఖ్యంగా జగన్‌తో నిత్యం వెంట ఉంటూ. ఆయన జిల్లా పర్యటనలు పర్యవేక్షించే కృష్ణాజిల్లాకు చెందిన ఓ నాయకుడు.. ఎన్నికల్లో మనకు 40-50 వరకూ వస్తాయన్న ఏడాది క్రితం చేసిన హెచ్చరికను జగన్ పెడచెవిన పెట్టారు.

ఎమ్మెల్యేలకు అపాయింట్‌మెంట్లు ఇస్తే.. వారు కోరే కోర్కెలు తీర్చడం కష్టం కాబట్టి, వారిని కలవద్దన్న ఐప్యాక్ సలహాలు పాటించి జగన్ దెబ్బతిన్నారు. ఐప్యాక్ సిఫార్సుల మేరకు నామినేటెడ్ పదవులివ్వడం కూడా పార్టీ పుట్టిన ముంచింది. ఇది ఎమ్మెల్యేల ఆత్మాభిమానం దెబ్బతీసింది. ఒక దశలో జగన్‌పై తిరుగుబాటు చేసే పరిస్థితి. అయితే రాష్ట్రంలో టీడీపీ బలంగా లేకపోవడం, కేంద్రంలోని బీజేపీ జగన్‌కు దన్నుగా నిలవడంతో ఆ ఆలోచన విరమించుకున్నారు.

ఇక జగన్ కళ్లు నెత్తికెక్కినందువల్ల, అది దిగాలంటే ఏదైనా సరైన సందర్భం కావాలని వైసీపీ ఎమ్మెల్యేలు కోరుకున్నారు. అందుకు తగినట్లు వచ్చిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలను, వైసీపీ ఎమ్మెల్యేలు జగన్‌పై ఆయుధంగా మలచుకున్నారు. తమ నియోజకవర్గాల్లో సొంత పార్టీకి వెన్నుపోటు పొడిచారు. ఆ ఎన్నికల్లో పార్టీ ఓడిపోతే జగన్ కళ్లు కిందకు దిగి, తమను గౌరవిస్తారన్నది వారి అసలు వ్యూహం.

దాన్ని కూడా జగన్ గుర్తించలేకపోయారు. ఇది ఏ పార్టీలో అయినా జరిగే సహజమైన ప్రక్రియ. తమ గౌరవానికి భంగం వాటిల్లినప్పుడు, ఎవరో ఒకరు గజ్జె కట్టి తిరుగుబాటు జెండా ఎగరవేస్తారు. జగన్ విషయంలో ఆ అసంతృప్తి తిరుగుబాటు ఆలోచనకే పరిమితమయింది. కారణం జగన్‌కు బీజేపీ సహకారం ఉండటమే.

ఇక గత ఎన్నికల్లో ప్రశాంత్ కిశోర్ చేసిందేమీ లేదు. అప్పటికే నాటి సీఎం చంద్రబాబుపై అన్ని వర్గాల్లో వ్యతిరేకత పెరిగింది. గ్రామస్థాయిలో జన్మభూమి కమిటీలపై పీకల వరకూ అసంతృప్తి. క మ్మవర్గంలోనూ తమకేమీ జరగలేదన్న అసంతృప్తి. మరో వైపు అన్నీ కమ్మవారికే ఇస్తున్నారంటూ, పీకే చేసిన ప్రచారం అన్ని కులాలపై పడింది. ఇలా కొన్ని సలహాలు తప్ప, పీకే చేసిందేమీ లేదు. అప్పటికే బాబుపై జనంలో అసంతృప్తి బలంగా నాటుకుపోయింది. నియోజకవర్గాల్లో ఐప్యాక్ ప్రతినిధులు పూర్తిగా సాక్షి విలేకరులపై ఆధారపడి నివేదికలిచ్చారు. టికెట్లు ఆశించే వారి నుంచి అనేక ప్రతిఫలం పొందారు.

ప్రధానంగా అసలు పార్టీ కార్యకర్తలు-నేతల ప్రమేయం లేకుండా, పార్టీని కార్పొరేటీకరణ చేసిన నిర్ణయమే వైసీపీ కొంపముంచింది. ప్రజాప్రతినిధులను కలిస్తే వారి గొంతెమ్మ కోర్కెలు తీర్చడం అసాధ్యం కాబట్టి, అసలు వారిని కలవద్దన్న ఐప్యాక్ సలహా పాటించి, జగన్ తాను మునిగి నాయకులనూ ముంచేశారు.

అదే తిరుగుబాటు ఆలోచనకు ప్రాణం పోసింది. పార్టీ ఓడినా 40 శాతం ఓట్లు రావడానికి లబ్ధిదారులు-మాలలు-క్రైస్తవులు- గ్రామీణ రెడ్డి యువకులే కారణం.

న్యూయార్క్‌తో పోటీ పడేలా
మహేశ్వరంలో అద్భుత నగరం

(మొదటిపేజీ తరువాయి..)

అభ్యున్నతికి కాంగ్రెస్ కృషి చేస్తోంది. వైఎస్ఆర్ హయాంలో బలహీన వర్గాల కోసం ఫీజు రీయింబర్స్ మెంట్ తీసుకొచ్చారు. ఫీజు రీయింబర్స్ మెంట్ ను ముందుకు తీసుకెళ్లేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది.

ప్రభుత్వ భూముల్లో తాటి, ఈత చెట్లు పెంచేలా చర్యలు చేపట్టేందుకు మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. రాష్ట్రంలో వనమహోత్సవంలో భాగంగా తాటి, ఈత చెట్ల పెంపకం చేపట్టాలని మంత్రి జూపల్లికి సూచిస్తున్నా. చెరువు గట్లపై కూడా చెట్లు నాటాలి. ఇరిగేషన్ విభాగంతో మాట్లాడాలని మంత్రి

శ్రీధర్ బాబుకు సూచిస్తున్నా.

రహదారులు, చెరువుగట్లు, కాలువగట్ల వద్ద తాటి, ఈత చెట్లు పెంచేలా చర్యలు తీసుకుంటాం. గౌడన్నల కులవృత్తిని కాపాడేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. కులవృత్తులపై ఆధారపడిన సోదరులకు విజ్ఞప్తి చేస్తున్నా. మీ పిల్లలను ఉన్నత చదువులు చదివించండి..

వాళ్లను ఉన్నతాధికారులుగా తీర్చి దిద్దండి. తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణంలో వారు భాగస్వాములు కావాలి. చట్టాలు రూపొందించే స్థాయికి మీ పిల్లలు ఎదగాలి.

బలహీన వర్గాలు పాలకులుగా మారాలంటే ఏకైక మార్గం చదువు మాత్రమే. త్వరలోనే హయత్ నగర్‌కు మెట్రో రాబోతుంది. ఇందుకు సంబంధించి అన్ని ప్రణాళికలు పూర్తయ్యాయి. ఫార్మా కంపెనీల కోసం సేకరించిన భూమిలో వివిధ యూనివర్సిటీలను, మెడికల్ టూరిజం, పరిశ్రమల ఏర్పాటు చేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నాం.

న్యూయార్క్ నగరంతో పోటీ పడేలా మహేశ్వరంలో ఒక అద్భుతమైన నగరం నిర్మించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. ఊటీ కంటే అద్భుతమైన రాచకొండ ప్రాంతాన్ని ఫిల్మ్ ఇండస్ట్రీకి అణువుగా మార్చబోతున్నాం. రంగారెడ్డి జిల్లాకు మహర్దశ రాబోతోంది. ప్రపంచంలోనే అద్భుతమైన పర్యాటక కేంద్రంగా రంగారెడ్డి జిల్లాను తీర్చిదిద్దుతాం,

ఓడిపోయి ఫామ్ హౌస్‌లో ఉన్నోళ్లను నేను అడుగుతున్నా... ఔటర్ రింగ్ రోడ్, ఫార్మా ఇండస్ట్రీ, అంతర్జాతీయ ఎయిర్ పోర్ట్ తెచ్చింది కాంగ్రెస్ కాదా? మీరేం తెచ్చారు... డ్రగ్స్, గంజాయి తప్ప! కాంగ్రెస్ పని అయిపోయింది అన్నవాళ్లు.. ఇప్పుడు వాళ్ల వైపు ఎంతమంది ఉన్నారని లెక్కపెట్టుకునే పరిస్థితి. తెలంగాణ అభివృద్ధి కోసం కాంగ్రెస్‌కు మద్దతుగా బీఆరెస్ ఎమ్మెల్యేలు వస్తున్నారు. మీరు ప్రభుత్వాన్ని పడగొడతామంటే.. ప్రభుత్వాన్ని నిలబెట్టాలని వాళ్లు మద్దతుగా వస్తున్నారు.

పదేళ్లు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉంటుంది. గత బీఆరెస్ పాలకులు తెలంగాణను అప్పులకుప్పగా మార్చారు.మేం ఒక్కొక్కటిగా సరిదిద్దుకుంటూ ముందుకు వెళుతున్నాం.

ప్రభుత్వ కార్యక్రమాలకు ఆర్డీటీ సహకారం

(మొదటిపేజీ తరువాయి..)

ఆదివారం విద్యా, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్‌ని రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ నిర్వాహకులు మాంఫో ఫెర్రర్ కలిశారు. ఈ

సందర్భంగా మంత్రి మంగళగిరి చేనేత శాలువాతో ఫెర్రర్‌ని సత్కరించారు. ప్రభుత్వానికి సమాంతరంగా ఆర్డీటీ అందిస్తున్న సేవలు స్ఫూర్తిదాయకం అని మంత్రి పేర్కొన్నారు.

1969లో విన్సెంట్ ఫెర్రర్ ప్రారంభించిన రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నేటికీ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో 3 వేల గ్రామాల్లో అందిస్తున్న సేవలను మంత్రి కొనియాడారు. వేల కోట్ల ఖర్చుతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ పల్లెల్లో ఆసుపత్రులు నిర్మాణం, పేదలకు ఆర్థిక సహాయం, ఇళ్ల నిర్మాణం, విద్య, వైద్యం, చెక్ డ్యాంల నిర్మాణం, గ్రామాల్లో తాగునీటి సదుపాయం కల్పించిన ఆర్డీటీ ప్రభుత్వానికి సమాంతరంగా ప్రజలకు సేవలు అందిస్తోందని ప్రశంసించారు. యువగళం పాదయాత్రలో ఆర్డీటీ కార్యాలయాన్ని సందర్శించిన నారా లోకేష్ టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఆర్డీటి సేవలు మరింత విస్తరించే విధంగా కలిసి పనిచేద్దాం అని ప్రతిపాదించారు. ఉపాధి కల్పన, స్వయం ఉపాధి, మహిళా సాధికారత, యువతకు స్కిల్ డెవలప్మెంట్, ఫారిన్ లాంగ్వేజెస్ నేర్పడం ద్వారా ఇతర దేశాల్లో ఉద్యోగ అవకాశాలు వంటి ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలకు రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఆర్డీటీ) సహకారం అందించాలని మంత్రి కోరారు.

ఈ ప్రతిపాదనపై సానుకూలంగా స్పందించిన ఆర్డీటీ నిర్వాహకులు ఉమ్మడి ప్రణాళిక సిద్ధం చేసుకొని ప్రభుత్వంతో కలిసి గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి, సేవా, మౌలిక సదుపాయాల కల్పన కోసం పనిచేస్తామన్నారు.

చంద్రబాబుతో జరిగిన భేటీలో ఇదే చర్చించాం...

(మొదటిపేజీ తరువాయి..)

సమావేశమయ్యారు. అంతకంటే ముందుగా తన అధికారిక నివాసమైన వర్షకు విచ్చేసిన చంద్రబాబుకు షిండే సాదర స్వాగతం పలికారు. పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సన్మానించారు. అనంతరం భేటీ అయ్యారు.

తాజా రాజకీయ పరిస్థితులు, పలు రంగాల్లో పరస్పర సహకారం, మౌలికవసతుల అభివృద్ధి, పలు ఆర్థిక అంశాలపై చర్చించినట్లు తెలుస్తోంది. ఇద్దరు సీఎంల మధ్య దాదాపు అరగంట పాటు చర్చలు కొనసాగినట్లు సమాచారం. ఈ సమావేశానికి సంబంధించి ఫొటోలను సీఎం ఏక్ నాథ్ షిండే సోషల్ మీడియాలో(ఎక్స్)లో పోస్ట్ చేశారు. భేటీకి సంబంధించిన వివరాలను తెలియజేశారు.

ఇరు రాష్ట్రాల పరస్పర సహకారం ద్వారా అభివృద్ధిని ఎలా సాధించవచ్చు అనే అంశాలపై ప్రధానంగా తమ మధ్య చర్చ జరిగిందంటూ షిండే పేర్కొన్నారు. ఈ సమావేశంలో కేంద్ర విమానాయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు, మహారాష్ట్ర పీడీబ్ల్యూడీ మంత్రి దాదా భుసే, షిండే తనయుడు, ఎంపీ శ్రీకాంత్ షిండే పాల్గొన్నారు.

గోదారి తమ్ముళ్లది రాదారేనా?

(మొదటిపేజీ తరువాయి..)

ఉన్న ఇద్దరు పార్టీ మంత్రుల్లో ఒకరు విజయవాడ-పోలవరానికి పరిమితమైతే.. ఎన్నికలకు 25 రోజుల ముందు పార్టీలో చేరిన మరో మంత్రి వద్దకు వెళ్లలేని దయనీయం. అక్కడంతా పాత పార్టీవాసనలే. ఈ గందరగోళ పరిస్థితిని ఆసరాగా చేసుకున్న ఓ నేత కాకినాడ జిల్లాలో, 'సాన'బడుతున్నారు. 'అన్నీ తానై' చుట్టేస్తున్నారట. పోనీ ఆయనకేమైనా పార్టీలో పదవి ఉందా అంటే అదీలేదు. విజయవాడ నోవాటెల్‌లో అడ్డా వేసిన ఆయనను పట్టుకుంటే చాలు. అన్ని పనులూ అయిపోతాయట. పైవారి ఆశీస్సులున్నాయన్నది ఆయన చేసుకునే ప్రచారం. దానికి కారణం గత ఎన్నికల్లో 'కీలక బాధ్యతలు' నిర్వహించారు కాబట్టి! మరి పార్టీ జెండాను భుజం పుండ్లు పడేలా మోసిన తెలుగుతమ్ముళ్లు ఎవరిని కలవాలి?.. ఇదీ ఉభయ గోదావరి జిల్లా తమ్ముళ్ల ఉక్కపోత.

అధికారం వచ్చిన ఆనందం ఉభయ గోదావరి జిల్లా తమ్ముళ్లలో కనిపించడం లేదు. ఇది మునుపటి కాలానికి భిన్నమైన వాతావరణం. సొంత ఇంట్లో ఉంటూనే పరాయి ఇంట్లో ఉన్నామన్న భావన. పిలిస్తే పలికేవారెవరూ లేరు. మంత్రులున్నా ఎవరి దారి వారిదే. ఎవరిని కలవాలో తెలియని అయోమయం. తూర్పు-పశ్చిమ గోదావరి జిల్లాల్లో పనిచేస్తున్న టీడీపీ శ్రేణులు-నేతల్లో నెలకొన్న భావన ఇది.

గతంలో అధికారంలోకి వచ్చినప్పుడు ఇలాంటి భిన్నమైన వాతావరణం కనిపించకపోడమే, ఈ గందరగోళానికి అసలు కారణమంటున్నారు. టీడీపీ-జనసేన-బీజేపీ మధ్య నియోజకవర్గాల స్థాయిలో సమన్వయం లేకపోవడం.. పార్టీ స్థాపించిన నాటి నుంచి టీడీపీలో పనిచేస్తున్న నాయకుల గురించి కొత్తగా ఎన్నికైన జనసేన-బీజేపీ ఎమ్మెల్యేలకు అవగాహన లేకపోవడమే దీనికి ప్రధాన కారణంగా కనిపిస్తోంది.

పార్టీ సైనికులను నడిపించాల్సిన జిల్లా పార్టీ అధ్యక్షులే నిర్వేదంతో ఉన్న పరిస్థితి. కష్టపడి పనిచేసిన నేతలు, తమ సంగతి చూడాలంటూ జిల్లా అధ్యక్షుల వద్దకు వెళితే.. 'మాకే దిక్కులేదు. ఇక మీకేం సిఫార్సు చేయా'లంటూ నిర్లిప్తంగా మాట్లాడుతున్న వైనం, పార్టీ నేతలను ఖంగుతినిపిస్తోంది. అసలు కొంతమంది జిల్లా అధ్యక్షులయితే పార్టీ ఆఫీసుల ముఖమే చూడని వైచిత్రి. ఇంకొందరు ఉండీ లేనట్లు వ్యవహరిస్తున్నారు. గత ఎన్నికల్లో టికెట్ ఆశించిన ఏలూరు జిల్లా పార్టీ అధ్యక్షుడు, గన్ని వీరాంజనేయులు ఇంకా అదే నిర్వేదంతో ఉన్నారు.

గత ఎన్నికల్లో ఉండి టికెట్ ఆశించి భంగపడిన రామరాజు ప్రస్తుతం అంతపెద్ద ఉత్సాహంతో కనిపించడం లేదు. ఇదే తరహాలో టికెట్ ఆశించిన రాజమండ్రి జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి జవహర్‌దీ అదే పరిస్థితి. ఆయనకు ఎన్నికల ముందు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పదవి ఇచ్చి బుజ్జగించిన విషయం తెలిసిందే. తన తండ్రి జ్యోతుల నెహ్రూకు మంత్రి పదవి వస్తుందని గంపెడాశ పెట్టుకుని భంగపడిన, కాకినాడ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ ఎక్కడా కనిపించటం లేదు. ఆయన పార్టీ ఆఫీసుకు సైతం రావడం మానేశారంటున్నారు. అమలాపురం జిల్లా అధ్యక్షురాలు రెడ్డి అనంతకుమారి కూడా అంతంత మాత్రంగానే పనిచేస్తున్నారు.

జిల్లాల్లో పార్టీని ఉత్సాహంతో నడపాల్సిన అధ్యక్షులే నీరసంగా, నిర్లిప్తతతో ఉండటంతో.. నియోజకవర్గ స్థాయి నేతలు, కార్యకర్తలు తమ సమస్యలు ఎవ రికి చెప్పాలో తెలియక అయోమయంలో ఉన్నారు. ప్రధానంగా అధికారంలోకి వచ్చినందున, పదవులు అభ్యర్థించేందుకు వెళ్లే నేతలు.. జిల్లా అధ్యక్షులే నీరసంగా ఉండటంతో ఖంగుతినాల్సిన పరిస్థితి కనిపిస్తోంది.

పోనీ తమ రెండు జిల్లాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రుల తలుపు తడదామా అంటే అక్కడో విచిత్ర వాతావరణం. పశ్చిమ గోదావరి మంత్రి నిమ్మల రామానాయుడు వద్దకు వెళితే, ఆయన ఎప్పుడు ఉంటారో, ఎక్కడ ఉంటారో తెలియదు. కారణం ఆయన పోలవరం ప్రాజెక్టుపై దృష్టి సారించడం. ఎక్కువ కాలం విజయవాడలో గడుపుతుండటమే. తూర్పు గోదావరి జిల్లా విషయానికొస్తే.. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఇప్పటికి మూడుసార్లు జిల్లాకు, పిఠాపురం నియోజకవర్గానికి వచ్చారు. ఆ సందర్భంలో ఆయన ఎవరినీ కలవలేదు. సమీక్షలతోనే సరిపెట్టారు. పైగా ఆయనకు జిల్లాలో టీడీపీ నేతలతో పెద్ద పరిచయాల్లేవు. దానితో ఆయనను కలవడం తమ్ముళ్లకు కష్టమవుతోంది.

ఇక జనసేన మరో మంత్రి కందుల దుర్గేష్ దగ్గర జనసైనికులే ఎక్కువ కనిపిస్తున్నారు. స్థానిక టీడీపీ నేతలతో ఆయనకు పెద్దగా సంబంధాలు లేవంటున్నారు. దానితో టీడీపీ శ్రేణులు దుర్గేష్ వ ద్దకు వెళ్లలేని పరిస్థితి. అలాగే ఎన్నికలకు 25 రోజుల ముందు.. వైసీపీ నుంచి టీడీపీలో చేరిన మంత్రి వాసంశెట్టి సుభాష్ దగ్గర, ఎక్కువగా గతంలో వైసీపీలో పనిచేసిన వారే కనిపిస్తుండటం, ఆయనకు స్థానిక టీడీపీ నేతలతో సంబంధాలు లేకపోవడంతో ఆయన వద్దకూ వెళ్లలేని పరిస్థితి. ఇలాంటి విచిత్ర పరిస్థితి.. అందరూ ఉన్నా ఎవరూ లేని అనాథలా ఉందని పార్టీ సీనియర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఇదిలాఉండగా, ఈ అయోమయ-గందరగోళ పరిస్థితిని ఆసరా చేసుకున్న ఓ నేత.. జిల్లాను బాగా 'సాన'పడుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. నిజానికి ఆ 'సాన'పట్టే నేతకు పార్టీ సభ్యత్వం కూడా లేదని, కానీ అగ్రనేతల పరిచయాలు అడ్డుపెట్టుకుని జిల్లాలో ఏ పనికావాలన్నా తనను కలవాలని చెబుతున్నారట. ఈ 'సాన' పడుతున్న నేత.. ఎన్నికల ముందు పార్టీ అప్పగించిన కొన్ని కీలక బాధ్యతలు నిర్వహించారని, దానిని అడ్డుపెట్టుకుని జోన్ ఇన్చార్జి హోదాలో జిల్లాను 'సాన'పడుతున్నారన్నది తమ్ముళ్ల ఆరోపణ.

ఈ నేత కాకినాడ మాత్రమే కాకుండా విజయవాడ నోవాటెల్ హోటల్ 9వ ఫ్లోర్‌లో మూడుగదులు తీసుకుని పనులు సానబడుతున్నారని తమ్ముళ్లు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. కొద్దిరోజుల క్రితం నోవాటెల్‌లో ఈ నేత నిర్వహించిన సమావేశానికి తుని ఎమ్మెల్యే యన మల దివ్య మినహా, ఎమ్మెల్యేలంతా హాజరయ్యారంటే.. ఈయన ఏ స్థాయిలో 'సాన'పెడుతున్నారో అర్థమవుతోందని, తమ్ముళ్లు విశ్లేస్తున్నారు. ఇటీవల కాకినాడ వైసీపీ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసిన నేతకు ఈయన అత్యంత సన్నిహితుడని, అసలు సదరు వైసీపీ అభ్యర్థే.. ఈ 'సాన'బట్టేనేతను టీడీపీలోకి పంపారన్న మరో ప్రచారం కూడా టీడీపీ వర్గాల్లో జరుగుతోంది. ఈ నేత జనసేన అధిపతి పవన్ కల్యాణ్, కాకినాడ ఎంపి శ్రీనివాస్‌పై కార్యకర్తల వద్ద అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న విషయం, జనసైనికులు పవన్ దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలుస్తోంది. కారణం ఆయన ఈ ఎన్నికల్లో కాకినాడ ఎంపీ సీటు ఆశించి భంగపడటమేనంటున్నారు.

'ఒకవేళ దురదృష్టవశాత్తూ జనసేన-టీడీపీ సంబంధాలు చెడిపోతే అందుకు ఈ 'సాన'బట్టే నాయకుడే కారణమవుతారు. అలా ఉంది ఆయన నోటిదురుసు' అని ఓ మాజీ ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు. ఇప్పటివరకూ రెండుపార్టీల మధ్య సఖ్యత బాగుందని, అది కొనసాగాలంటే ఇలాంటి 'సాన' బట్టే నేతలపై నాయకత్వం దృష్టి సారించాలని తమ్ముళ్లు సూచిస్తున్నారు.

కొత్తగా పార్టీలో చేరిన ఎమ్మెల్యేలతో తమ్ముళ్ల తిప్పలు

ఇదిలాఉండగా ఎన్నికలకు కొద్దినెలల ముందు.. అంతకు రెండేళ్ల ముందు పార్టీలో చేరి ఎమ్మెల్యేలుగా గెలిచిన వారితో తమ్ముళ్లు సర్దుకోలేకపోతున్నట్లు తెలుస్తోంది. చివరకు పార్టీ స్థాపించిన నాటి నుంచి పనిచేస్తున్న సీనియర్లు కూడా, పార్టీ మారిన కొత్త ఎమ్మెల్యే ముందు తమ విధేయత చాటుకోవలసిన దుస్థితి ఏర్పడిందంటున్నారు. ఇక ఎన్నికలకు కొద్దినెలల ముందు పార్టీలో చేరి గెలిచిన వారి నియోజకవర్గాల్లో పరిస్థితి దారుణంగా ఉందని చెబుతున్నారు.

పార్టీలో కొత్తగా చేరిన ఎమ్మెల్యేల అనుచరులు, ఎప్పటి నుంచో టీడీపీలో ఉన్న వారిపై చాడీలు చెబుతుంటే నోరెళ్ల బెట్టాల్సిన పరిస్థితి. వారి చుట్టూ కూడా పార్టీ మారిన నేతలే కనిపిస్తుండటంతో, 'ఇక తాము పార్టీకి దూరమయ్యామన్న' మానసిక పరిస్థితికి చేరుతున్న వాతావరణం, ఆయా నియోజకవర్గాల్లో నెలకొంది. చివరకు తమను వైసీపీ ఏజెంట్లుగా చిత్రీకరిస్తున్న తీరుపై, తమ్ముళ్లు ఆగ్రహంతో రగిలిపోతున్నారు. వీరి తీరుతో తాము పరాయివారిగా మారాల్సిన దయనీయం ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఈ పరిస్థితిలో తమకు నామినేటెడ్ పదవుల సిఫార్సు సంగతి అటుంచి, కనీసం నియోజకవర్గంలో చిన్న చిన్న పనులు కూడా కావడం కష్టమేనన్న నిరాశ అప్పుడే మొదలయింది. దీనికి పార్టీ నాయకత్వమే పరిష్కారమార్గం సూచించాలంటున్నారు. పార్టీ మారి కొత్తగా గెలిచిన ఎమ్మెల్యేలతో, ఎన్నాళ్ల నుంచో కాపాడుకుంటూ వస్తున్న తమ అస్తిత్వానికే ప్రమాదం ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేస్తున్న 'పుట్టు టీడీపీ' నేతల ఈతి బాధలను, నాయకత్వం ఏవిధంగా పరిష్కరిస్తుందో చూడాలి.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 15, జులై 2024

బందరులో కలవరం

- మగబిడ్డ అపహరణ
- గంటల్లోనే దొంగ పట్టివేత
- నర్సు వేషంలో ప్లాన్
- ఆధునిక టెక్నాలజీతో.. పోలీసులు పట్టివేత
- సిబ్బంది నిర్లక్ష్యంపై మంత్రి ఆగ్రహం

(బహదూర్)

మచిలీపట్నం ఆదివారం ప్రభుత్వ ఆసుపత్రిలో నర్సింగ్ వేషంలో ఓ మహిళ మగ శిశువును అపహరించిన ఘటన తీవ్ర సంచలనం రేకెత్తించింది. కృష్ణాజిల్లా ఘంటసాల మండలం శ్రీకాకుళానికి చెందిన స్వరూప రాణి మూడు రోజుల కిందట మగ శిశువుకు జన్మనిచ్చింది. శనివారం అర్ధ రాత్రి దాటిన తరువాత సుమారు 1:30 గంటలకు తమ్మిశెట్టి లక్ష్మి అనే మహిళ కాన్పుల వార్డులోకి నర్సింగ్ వేషంతో వచ్చి స్వరూప రాణితో మాటలు కలిపి ఆరోగ్య పరిస్థితి గురించి ఆరా తీసింది.

మహిళ మాటలను నమ్మబలికిన స్వరూప రాణి తనతో స్నేహపూర్వకంగా మాట్లాడింది. అర్ధరాత్రి సమయంలో గాఢ నిద్రలో ఉన్న స్వరూప రాణిని గమనించిన మహిళ శిశువును అపహరించింది. శిశువును అపహరించడానికి తనకు సహాయంగా ఓ మైనర్ బాలుడును తీసుకు వచ్చింది.

మచిలీపట్నం గైనిక్ వార్డులో బాలింత మహిళలను చూడ టానికి వచ్చే ప్రజల రాకపోకలను రిజిస్టర్ మెయిం టెనెన్స్ చేయకపోవడం.. తన రాకపోకలను గమనించని సెక్యూరిటీ సిబ్బంది నిద్రలో ఉండటం, గైనిక్ వార్డులో గుర్తు తెలియని వ్యక్తుల రాకపోకలు పట్టించుకోని నర్సులు ఉండటం శిశు వును అపహరించిన మహిళకు కలిసి వచ్చింది.

తల్లి కలవరం

ని ద్రపోతున్న తల్లి తన శిశువు అలికిడి లేకపోవడంతో నిద్రలేచి చూసింది. మంచంమీద తన మగశిశువు కనిపించక పోవడంతో లబోదిబోమంటూ విలపించింది. ప్రభుత్వ ఆసు పత్రిలో అంతమంది కళ్ళు కప్పి శిశువును అపహరించడం స్థానికంగా కలకలం రేపింది. ఇది ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న సిసి కెమెరాలు రికార్డు అయింది.

ప్రభుత్వ ఆసుపత్రిలో శిశువులకు రక్షణ లేకపోవడంతో ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది నీ తీవ్రంగా విమర్శిస్తున్నారు. స్వరూప రాణి కుటుంబ సభ్యులు ఆసుపత్రి అంత గాలిం చారు. శిశువు ఎక్కడ కనిపించకపోవడంతో పోలీసులను ఆశ్రయించలని భావించి మచిలీపట్నం పోలీసులకు సమా చారం అందించి ఫిర్యాదు చేశారు.

టెక్నాలజీతో పట్టివేత

కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన

పోలీసులు శిశువు అపహరణను ప్రతిష్టాత్మకంగా తీసుకుని మచిలీపట్నం సీఐ సోమేశ్వరరావు విచారణ చేపట్టారు. పోలీ సులు బృందాలుగా ఏర్పడి గాలింపు చర్యలు చేపట్టారు. కృష్ణా జిల్లా పోలీసులు పూర్తి టెక్నాలజీని ఉపయోగించి ప్రభుత్వ ఆసుపత్రిలోని సీసీ కెమెరా, టెలిఫోన్ లొకేషన్ సహాయంతో గంటల వ్యవధిలో కేసును చేదించారు. మగ శిశువును అపహరించిన మహిళను ఇంగ్లీష్ పాలెంలో గుర్తించి శిశువును క్షేమంగా తల్లిదండ్రుల వద్దకు చేర్చారు. మహిళ వెనక ఇంకెవరైనా ఉన్నారా అన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.

అపహరించబడిన శిశువును పోలీసులు తమకు అప్ప గించడంతో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. కృష్ణాజిల్లా పోలీసుల పనితీరుకు కితాబ్ ఇచ్చి అభినందనలు తెలియజేశారు. శిశువును అపహరించిన మహిళను పోలీసులు అదుపులోకి తీసుకునీ విచారిస్తున్నారు.

సిబ్బంది పని తీరుపై జనం ఆగ్రహం

జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలోని సెక్యూరిటీ సిబ్బంది పనితీరును ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఆసుపత్రికి 24 గంటలు రక్షణ కవచంగా ఉండాల్సిన ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో శిశువు అపహరిం చారని, ప్రైవేట్ సెక్యూరిటీ భద్రత వైఫల్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీ విజయవాడకు చెందిన కార్తికేయ ఏజెన్సీలకు అప్పగించారు.

కార్తికేయ సెక్యూరిటీ ఏజెన్సీ సిబ్బంది మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంటారని అనేక ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది ఏజెన్సీ ని రద్దు చేయాలని అదే స్థానంలో పటిష్టమైన భద్రత జిల్లా ప్రభుత్వాసుపత్రికి ఏర్పాటు చేయాలని, అలాగే గైనిక్ వార్డులో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న నర్సింగ్ సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని, అపహరించిన తమ్మిశెట్టి లక్ష్మి వెనక ఉన్న రాకెట్‌ను ఛేదించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

నంద్యాలను టూరిజం హబ్‌గా చేస్తాం..

- చిన్న చెరువు పార్కు, టూరిస్ట్ రెస్టారెంట్‌ను పరిశీలించిన రాష్ట్ర మంత్రులు, జిల్లా కలెక్టర్

నంద్యాల, మహానాడు:

నంద్యాలలోని చిన్న చెరువు గట్టుపై టూరిస్ట్ రెస్టారెంట్, చిన్న చెరువు పార్కును రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, రాష్ట్ర పర్యాటక, సినిమాటోగ్రఫీ, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా తదితరులు ఆదివారం పరిశీలించారు.

ఈ సందర్భంగా ఫరూక్ మాట్లాడుతూ చక్కటి లొకేషన్ లో చిన్న చెరువు కట్టపై పార్కును అభివృద్ధి చేసి ఆకర్షించే రీతిలో అందుబాటులోకి తీసుకురావడం సంతోషకరమన్నారు. చిన్న పార్క్ లో రెస్టారెంట్ బిల్డింగ్ పునర్నిర్మాణ పనులు, చిన్నపిల్లల ఆట వస్తువులకు సంబంధించిన పరికరాలు, అవుట్డోర్ జిమ్, ల్యాండ్ స్కేపింగ్, వాకింగ్ ట్రాక్, చెరువు చుట్టూ ప్రమాద నివారణ నిమిత్తం ఏర్పాటు చేసే ఐరన్ రక్షణ ఫెన్సింగ్, ఫుడ్ కౌంటర్ తదితర ఏర్పాట్లు ప్రజలందరూ ఆకర్షించే రీతిలో ఉన్నాయన్నారు. చెరువులో బోటింగ్ చేసేందుకు వీలుగా మోటార్ బోట్లు, ఫెడల్ బోట్ల నిర్వహణను మంత్రి పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

రాష్ట్ర పర్యాటక, సినిమాటో గ్రఫీ, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ చిన్న చెరువును మరింత అభివృద్ధి చేయడంతో పాటు నంద్యాల చుట్టూ ఉన్న శైవ క్షేత్రాలన్నింటినీ కూడ అభివృద్ధి చేసి జిల్లాను ఏపీ టూరిజంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు. తూర్పుగోదావరి జిల్లాలో పంచారామాలు ఎలా ఉన్నాయో... ఈ ప్రాంతంలో నవనందులు కూడా అలాగే ఉన్నాయని వాటన్నింటినీ అభివృద్ధి పథంలోకి తీసుకొచ్చి నంద్యాల జిల్లాను టూరిజం సర్క్యూట్‌గా తీర్చిదిద్దుతామని మంత్రి తెలిపారు. జిల్లాలో శైవ క్షేత్రాలు అధికంగా ఉన్నందున వీటన్నింటినీ మరింత అభివృద్ధి చేసి తిరుపతి, శ్రీకాళహస్తి తరహాలో తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు.

జిల్లాను పర్యాటక రంగంగా అభివృద్ధి చేసేందుకు సమగ్ర ప్రణాళిక రూపొందించి ఆ మేరకు చర్యలు తీసుకుంటూ నంద్యాలను టూరిజం హబ్‌గా తయారు చేస్తామని మంత్రి వివరించారు నిధుల సమీకరణకు ఇబ్బంది లేదని ప్రభుత్వంతో పాటు ప్రైవేటు వ్యక్తులను భాగస్వామ్యం చేసుకొని రాబోయే రోజుల్లో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా టూరిజంలో పెట్టుబడులు పెట్టేందుకు ఔత్సాహికులు ముందుకు వస్తున్నారని... వారందరినీ ప్రోత్సహించి ఆంధ్రప్రదేశ్ ను టూరిజం హబ్‌గా మారుస్తామని మంత్రి తెలిపారు. అటవీ, దేవా దాయ, పర్యాటకం సంయుక్తంగా సమీకృత ప్రణాళిక తయారుచేసి అభివృద్ధి చేస్తామని మంత్రి తెలిపారు.

ఈ కార్యక్రమంలో నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి, ఆర్డీవో మల్లికార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వాట్సాప్ డీపీగా చంద్రబాబు ఫోటో పెట్టి ఫోన్లు

- కేటుగాళ్ళ కొత్త వ్యూహం

విజయవాడ,మహానాడు:

సైబర్ నేరగాళ్లు విజృంభిస్తున్నారు. ప్రజల అవగాహన లేమిని తెలివిగా వాడుకుంటూ కోట్లు నొక్కేస్తున్నారు. సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడొద్దని పోలీసులు ఎంతగా హెచ్చరిస్తున్నా పదే పదే నేరాలు జరగడం తీవ్రతకు అద్దం పడుతోంది.

బెజవాడలో గత 10 రోజుల్లో 5గురు సైబర్ నేరగాళ్ల బారిన పడి లక్షల్లో డబ్బుల్లో పోగొట్టుకొని పోలీసులను ఆశ్రయించారు. విజయవాడ భవానీపురానికి చెందిన మహిళను కొరియర్ పేరుతో సైబర్ నేరగాళ్లు బురిడీ కొట్టించారు. మీకు వచ్చిన పార్సిల్‌లో మత్తు పదార్థాలు ఉన్నాయని బెదరగొట్టారు. ముంబై క్రైం పోలీసుల పేరుతో ప్రశ్నలతో భయపెట్టారు. భయపడిన బాధితురాలు రెండు దఫాలుగా రూ.32 లక్షలు సమర్పించుకుంది.

ఈకేవైసీ పేరుతో బ్యాంకు నుంచి ఫోన్ చేస్తున్నామని నందిగామకు చెందిన మహిళను మోసం చేశారు కేటుగాళ్లు. బ్యాంక్ నుంచి లింక్ పంపుతున్నామని చెప్పగా.. ఆ లింక్‌ను క్లిక్ చేసిన వెంటనే రూ.5లక్షలు పోగొట్టుకుంది. మరో ఘటనలో సీఎం చంద్రబాబు వ్యక్తిగత కార్యదర్శినంటూ పలువురు ఉన్నతాధికారులకు గత వారంలో ఫోన్లు వెళ్లాయి. వాట్సాప్ డీపీగా సీఎం చంద్రబాబుతో దిగిన ఫోటో పెట్టి కాల్స్ చేశారు. ఈ విషయం గతంలో సీఎం చంద్రబాబుకు కార్యదర్శిగా పనిచేసిన పెండ్యాల శ్రీనివాసరావు దృష్టికి వెళ్లడంతో ఆయన సైబర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

క్రిప్టో కరెన్సీ , బ్లాక్ ట్రేడింగ్‌లో పెట్టుబడుల పేరుతో

ఇద్దరు వ్యక్తులను నిలువు దోపిడీ చేశారు సైబ నేరగాళ్లు. పెట్టుబడికి అధిక ఆదాయమని చెప్పడంతో గుణదల నర్సయ్య వీధికి చెందిన వెంకటేశ్వరరావు రూ.1.21 కోట్లు విడతల వారీగా పెట్టుబడి పెట్టారు. పెట్టుబడి ఖాతాలో కనబడుతోంది తప్ప విత్‌డ్రా చేయడానికి అవకాశం లేకపోవడంతో మోసపోయినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఇదే తరహాలో విద్యాధరాపురానికి చెందిన భాను ప్రకాష్ కూడా మోసపోయారు. రూ.11 లక్షల వరకూ పెట్టుబడి పెట్టి మోసపోయారు.

ఈ వ్యవస్థ అంతా సైబర్ నేరగాళ్ల చేతిలో ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన వారు 1930 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని పోలీసులు సూచి స్తున్నారు. అయితే విచారణకు కాస్తా సమయం పడుతుంది పోలీసులు వెల్లడిస్తున్నారు.

విజయసాయిరెడ్డితో నాకు సంబంధం అంటగట్టడానికి సిగ్గులేదా?

- నేను ప్రస్తుతం సుభాష్‌తోనే ఉన్నా
- సుభాష్‌తో ఇష్టపూర్వకంగానే నా రెండో పెళ్లి
- నా క్యారెక్టర్‌పై మచ్చ వేయడానికి మదన్ మోహన్‌కు సిగ్గులేదా?
- మ్యూచువల్ డైవర్స్‌కు మదన్ మోహన్, నేను దరఖాస్తు చేసుకున్నాం
- ఆయన వయసుకు అయినా గౌరవం ఇవ్వరా?
- ఆడపిల్లను ఇలా వేధించడం మీకు భావ్యమేనా?

విజయవాడ,మహానాడు:

వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డితో తనకు సంబంధం అంటగట్టిన తన భర్త మదన్‌మోహన్‌పై దేవదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ కె.శాంతి మండిపడ్డారు. తన బిడ్డకు విజయసాయిరెడ్డి, సుభాష్ తండ్రి అంటూ మదన్‌మోహన్ చేసిన ఫిర్యాదుపై ఆమె మీడియా ముందుకొచ్చి స్పందించారు.

'అలా మాట్లాడానికి మీకు సిగ్గులేదా? ఆయన వయసెక్కడ? నా వయసెక్కడ? నాకు తండ్రి లాంటి వాడితో సంబంధం అంట కడతారా? ఆయన నాకు కేవలం ఎంపీగానే పరిచయం. ఒక అధి కారిగా మాత్రమే నేను ఆయనతో మాట్లాడా. నేను-మదన్‌మోహన్ ఇష్టపూర్వకంగానే విడిపోయాం. నా ఇష్ట ప్రకారమే సుభాష్‌ను రెండోపెళ్లి చేసుకున్నా. ఇప్పుడు ఆయనతోనే ఉంటున్నా. ఒక గిరిజనురాలు మంచి బట్టలు కట్టుకోకూడదా'

మీడియాతో శాంతి ఇంకా ఏం మాట్లాడారంటే.. నా వ్యక్తిగత జీవితాన్ని రోడ్డున పెట్టడానికి మీరెవరు?. ఒక గిరిజనురాలు మంచి బట్టలు వేసుకోవడం మీ దృష్టిలో తప్పా? గెజిటెడ్ ఆఫీ సర్‌గా ఉన్న నేను మంచిగా ఉంటే తప్పా? నా క్యారెక్టర్‌పై మచ్చ వేయడానికి మదన్ మోహన్‌కు సిగ్గులేదా?

2016లో విడాకులు తీసుకున్నప్పుడు పిల్లలతో సహా అన్నీ పంచుకున్నాం. మేం ఇద్దరం చెరొక బిడ్డను చూసుకోవాలని రాసు కున్నాం. మదన్ మోహన్ క్రిస్టియన్. నేను పుట్టుకతోనే హిందు వును. క్రిస్టియన్‌గా నన్ను మారమని చాలా ఒత్తిడి తెచ్చాడు. నాకు పుట్టిన బాబును చంపేయాలని బెదిరించాడు.

నేను ప్రస్తుతం సుభాష్‌తోనే ఉన్నాను. ఈ ఏడాది ఏప్రిల్‌లో మ్యూచువల్ డైవర్స్‌కు మదన్ మోహన్, నేను దరఖాస్తు చేసుకున్నాం. పిల్లల కోసం ఒక ఎంవోయూ కూడా చేసుకున్నాం.

మదన్ మోహన్‌తో 2013 నవంబర్‌లో పెళ్లైంది. 2015 ఏప్రిల్‌లో కవలలు పుట్టారు. నేషనల్ ఓవర్సీస్ స్కాలర్ షిప్‌కు ఇంటర్యూకి వెళ్లాం. మదన్ సెలక్టయ్యాడు. నేను సెలక్ట్ కాలేదు. మదన్ నన్ను చిత్రహింసలకు గురిచేసేవాడు. 2016లో నాకు విడాకులిచ్చారు.

విడాకులిచ్చినప్పటికీ పిల్లల కోసం వచ్చేవాడు. 2020లో నాకు ఉద్యోగం వచ్చింది. నా మొదటి పోస్టింగ్ విశాఖలో వేశారు. ఓ అధికారి వేధిస్తే నాకు సుభాష్ అండగా నిలిచాడు. సుభాష్‌తో ఇష్టపూర్వకంగానే నా రెండో పెళ్లి జరిగింది. నేనొకరి భార్యనని తెలిసి కూడా మదన్ నన్ను వేధించాడు. పిల్లలు,ఆస్తి విషయంలో డాక్యుమెంట్ రాసుకున్నాం. రూ.30 కోట్లు ఇవ్వాలని నన్ను మదన్ వేధిస్తున్నాడు. అసిస్టెంట్ కమిషనర్‌గా నా నెల జీతం రూ.58 వేలు.

నేనొక గిరిజన మహిళను కాబట్టే నన్ను వేధిస్తున్నారు. వేరే కులానికి చెందిన మహిళను అయితే అలా చేయగలరా? ప్రేమ సమాజం స్థలానికి సాయిప్రియా రిసార్ట్స్ చాలా తక్కువ ధరకే లీజు సొమ్ము చెల్లిస్తున్నారు. ఈ విషయం తెలిసి నేను ఇన్స్పెక్షన్‌కు వెళ్లాను. నేను మరొకరికి భార్యను అని తెలిసి కూడా మదన్ నన్ను ఇబ్బంది పెట్టాడు. లైంగికంగా నన్ను వేధించాడు. కడుపుతో ఉన్న ప్పుడు నన్ను శారీరకంగా, మానసికంగా చిత్రహింసలకు గురి చేశాడు. విజయసాయిరెడ్డితో నాకు సంబంధం అంటగట్టడానికి సిగ్గులేదా? ఆయన వయసుకు అయినా గౌరవం ఇవ్వరా? నేను చస్తే నాపై ఆరోపణలు చేసినవారే నా చావుకు కారణం అవుతారు. ఒక ఆడపిల్లను ఇలా వేధించడం మీకు భావ్యమేనా?

రైతులకు నష్టం జరగకుండా చూస్తా..

- ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

జగ్గయ్యపేట, మహానాడు:

ప్రభుత్వ నుండి నష్టపరిహారం అందేలోపు నియోజకవర్గ రైతులకు నష్టం జరగకుండా ముందే ఇచ్చేలా చూస్తామని జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. పోలంపల్లి డ్యాం కరకట్ట మరమ్మతులు చేసేం దుకు మున్నేరు ఆయకట్టు రైతులతో ముచ్చింతల గ్రామంలో సమావేశం నిర్వహించారు. పోలంపల్లి డ్యాంలో తెలంగాణ రైతులు గండి కొట్టిన కరకట్టకు మరమ్మతులు చేస్తుంటే తెలంగాణ రైతులు అడ్డుకుంటున్నారు.

తమకు అందాల్సిన నష్టపరిహారం చెల్లించిన తర్వాతే మరమ్మత్తులు చేసుకోవాలని తెలంగాణ రైతులు చేస్తున్న డిమాండ్ నేపథ్యంలో వారికి డబ్బులు చెల్లించి కట్ట పనులు మొదలు పెట్టేందుకు రైతులతో శ్రీరామ్ తాతయ్య సమాలోచన చేశారు. తెలంగాణ రైతులకు చెల్లించాల్సిన 11లక్షల నష్టపరిహారం నిధులు మంజూరు ఆలస్యం కానున్న నేపథ్యంలో ఆ నిధులను ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ గారు మున్నేరు ఆయకట్టు రైతులు ముందస్తుగా చెల్లించేందుకు సిద్ధమయ్యారు.

ఈ విషయమై నాయకులు పొన్నం బాలాజీ నరసింహా రావు కొమ్మినేని సత్యనారాయణ నల్లజాల రాజు పలువురు రైతులు ఎమ్మెల్యే గారితో చర్చలు జరిపారు. అనంతరం తెలంగాణ రైతులతో మాట్లాడేందుకు పెద్దమండవ వెళ్లారు. ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ ఎగువ నుంచి దిగువకు నీరు వృధాగా పోతున్నందున ఆ నీటిని కాలువకు మళ్లించేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటు న్నట్లు వివరించారు, అందుకు మేము ఆయకట్టు రైతులు సమిష్టిగా నిధులు సేకరించి ముందస్తుగా తెలంగాణ రైతులకు అందజేస్తున్నారని తెలిపారు

కూటమి నాయకులు, కార్యకర్తల సర్వసభ్య సమావేశం

పిడుగురాళ్ల, మహానాడు:

పిడుగురాళ్ల పట్టణంలోని వల్లెల గార్డెన్స్‌లో పిడుగురాళ్ల మండ లానికి చెందిన తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ముఖ్య అతి థిగా పాల్గొని ప్రసంగించారు.

ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి సభ్యులు జంగా కోటయ్య, పార్టీ సీనియర్ నాయకులు వున్నం నాగమల్లేశ్వరరావు, మరియు పిడుగురాళ్ల మండలంలోని రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గం, మండలం, గ్రామ స్థాయిల్లో వివిధ హోదాల్లో వున్న నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువత, మహిళలు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
4
డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 15, జులై 2024

ఇక బందరుకు మహర్దశ

- అమృత్ పథకం అమలు చేస్తాం
- ఆయిల్ రిఫైనరీతో ఉపాధి అవకాశాలు
- డ్రైనేజీ సమస్యపై దృష్టి పెట్టాం
- ఆసుపత్రిలో నిర్వాహం పై విచారణ జరుపుతాం
- గత పాలకుల నిర్లక్ష్యంతోనే తాగునీటి సమస్య
- బందరులో మంత్రి కొల్లు రవీంద్ర

బందరు,మహానాడు:

మచిలీపట్నానికి మహర్దశ రాబోతుందని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఆబ్కారి శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర అన్నారు. ఆదివారం నగరంలోని జవ్వారిపేటలోని టీడీపీ కార్యాలయంలో రాష్ట్ర మంత్రివర్యులు ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఒకవైపున జోరుగా వర్షం కురుస్తున్న మరోవైపు అర్జీలు ఇచ్చేందుకు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

ఈ సందర్భంగా మంత్రివర్యులు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ అద్భుతంగా ముందుకు సాగుతోందన్నారు.

మచిలీపట్నానికి మహర్దశ రాబోతుందని ఇందులో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో రూ.58 కోట్లతో అమృత్ పథకాన్ని అమలు చేయనున్నామన్నారు. బీపీసీఎల్ ఆయిల్ రిఫైనరీ రూ.60 వేల కోట్ల నుంచి రూ.70 వేల కోట్లతో బీపీసీఎల్ ఆయిల్ రిఫైనరీని నెలకొల్పుతామన్నారు.

మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి కేంద్రం నుండి పథకాలు, నిధులు తీసుకురావడానికి అనేక విధాలుగా కృషి చేస్తున్నారని ప్రశంసించారు. రాబోయే 2, 3 సంవత్సరాల్లో పెద్ద ఎత్తున మౌలిక వసతులు కల్పనకు, పరిశ్రమలు నెలకొల్పుటకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, తద్వారా అనేక ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు.

గత పాలకుల నిర్లక్ష్య ఫలితం ఇది

ప్రభుత్వం సరిగా నీటి యాజమాన్యం చేయక పులిచింతలలో నీరు లేక కృష్ణ డెల్టాను ఎడారి చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. పులిచింతల ప్రాజెక్టో 30 నుంచి 40 టీఎంసీల నీరు నిలువ చేసుకోకుండా వచ్చిన వర్షపు నీటిని సముద్రంలోకి వదిలేసారని, ప్రస్తుతం అర టీఎంసీ కూడా నీరు లేదని దీంతో సాగునీటికీ, తాగునీటికి ఇబ్బంది ఏర్పడిందన్నారు. ఆనాడు తాము నిర్మించిన పట్టిసీమ ప్రాజెక్ట్ ద్వారా నీటిని వదలాలని రాష్ట్ర ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేయగా ఆయన అందుకు అంగీకరించి పట్టిసీమ నుండి ప్రకాశం బ్యారేజ్‌కి నీళ్లు వదిలామన్నారు. అక్కడి నుంచి ఆదివారం తరకటూరు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులో నీళ్లు నింపుతున్నట్టు వివరించారు.

డ్రైనేజీ సమస్య అధిగమిస్తాం

మచిలీపట్నంలో ప్రధానంగా డ్రైనేజీ సమస్యను అధిగమించేందుకు ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్తున్నామన్నారు. మురుగు కాలువలలో పూడికలను తొలగించాలని జిల్లా కలెక్టర్ కు, మున్సిపల్ అధికారులకు ఇప్పటికే సూచించామని ఆ పనులు జరుగుతున్నాయన్నారు.ప్రజల సమస్యల పట్ల తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకొంటామన్నారు.

ప్రజా దర్బారు నిర్వహించి ప్రజల సమస్యలు తెలుసుకుంటూ ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తున్నామన్నారు. టిడ్కో ఇళ్లకు సంబంధించి అర్జీలు వస్తున్నాయని, ఈ విషయమే రాష్ట్రస్థాయిలో త్వరలో ఒక నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం తన శాఖకు సంబంధించి కొన్ని ముఖ్యమైన పనులు చూస్తున్నామని, త్వరలో ప్రజల దగ్గరకు నేరుగా వెళ్తామన్నారు.

బందరు ఆసుపత్రిపై ప్రత్యేక దృష్టి

విలేకరులు అడిగిన ప్రశ్నకు మంత్రి బదులిస్తూ ప్రభుత్వ ఆసుపత్రిలో మూడు రోజుల కిందట ఘంటసాల మండలం శ్రీకాకుళంకు చెందిన స్వరూప రాణి ప్రసవించిన బాలుడు అదృశ్యం కావడంపై పోలీసులు విచారణ జరిపారని, సీసీ ఫుటేజ్ ద్వారా ఇంగ్లీష్ పాలెం చెందిన ఒక మహిళ వద్ద ఉన్నట్లు గుర్తించి బాలుడిని ఆ తల్లి దగ్గరకు చేర్చారని, ఆస్పత్రిలో ఎవరైనా సహకరించారా అనే కోణంలో విచారణ ఇంకా జరుగుతుందని, బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

భద్రతా వైఫల్యం వలనే ఇది జరిగిందని, ఇటువంటివి పునరావృతం కాకుండా పటిష్ట భద్రతను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యంగా తాజా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి నిరంతరం పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఆసుపత్రిలో ఎమ్మారై స్కానింగ్ చేయుటకు ఫిల్ములు లేవని చెబుతున్నారని మరో విలేకరి అడిగిన ప్రశ్నకు మంత్రి వెంటనే స్పందిస్తూ ఈ విషయమై తగిన చర్యలు తీసుకుంటామని5 బదులిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బండి రామకృష్ణ పాల్గొన్నారు.

తెనాలిలో ఆకస్మిక తనిఖీలు

- అధికారులు, నిర్వాహకులపై మంత్రి తీవ్ర అసహనం
- రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

తెనాలి, మహానాడు:

పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెనాలిలో ఆకస్మిక తనిఖీలు చెప్పటారు. స్థానిక బుర్రిపాలెం లో మార్కెట్‌లో ఏర్పాటుచేసిన రాయితీతో కూడిన బియ్యం కందిపప్పు ప్రత్యేక స్టాల్స్‌ను పరిశీలించారు. ఆ సమయంలో దుకాణ దారుడు లేకపోవడంతో అతడిని పిలిపించి షాప్ తెరిపించారు. లోపల బియ్యం, కంది పప్పుల నాణ్యతలను పరిశీలించారు. ఈ క్రమంలో బియ్యం లో నాన్యత ప్రమాణాలు లోపించినట్లు గుర్తించిన మనోహర్ అధికారులను తగు చెర్యలు చెప్పటాలని అద్దేశించారు.

అనంతరం రైతు మార్కెట్‌లో కూరగాయలు ధరలను పరశీలించారు. టమోటా బయట రూ. 35-45 ఉంటే మార్కెట్ లో రూ. 50 దాకా ఉండటాన్నీ గుర్తించి అధికారులను ప్రశ్నించారు. ప్రజలకు నాణ్యమైన కూరగాయలు అందుబాటు ధరలకు అందించాలన్న మంచి ఉద్దేశంతో రైతు మార్కెట్ లను ఏర్పాటు చేసిందన్నారు. ఇక్కడ బహిరంగ మార్కెట్ కన్నా కూరగాయలు తక్కువ రేటుకు అమ్మవలసి ఉండగా ఎక్కువకు అమ్మటం పట్ల అసహనం వ్యక్తం చేశారు. పద్ధతి మార్చుకోవాలని హెచ్చరించారు.

అనంతరం రేషన్ బియ్యం పంపిణీ జరుగుతున్న తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇదే క్రమంలో రేషన్ బియ్యం డిస్ట్రిబ్యూట్ చేసే వాహనదారుల వద్ద పలువురు రేషన్ కార్డులు ఉండటాన్ని గుర్తించారు.కార్డుదారులు లేకుండా మీ దగ్గర కార్డులు ఎందుకు ఉన్నాయని ఎండియూ ఆపరేటర్లను ప్రశ్నించారు. వారి వద్ద పొందాలని సమాధానం రావడంతో సబ్ కలెక్టర్, తాహశీల్దారుని వీటిపై విచారణ జరపాలని ఆదేశించారు.

మంత్రి నాదెండ్ల మనోహర్ వెంట పలువురు అధికారులు జనసేన పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.కార్డులు ఉండడం గుర్తించి వాటిని ఎందుకు ఉంచావని కార్డులన్నిటిని స్వాధీనం చేసుకోవాలని అధికారులు సూచించి ఎండియు వాహనదారుడుపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు, సంబంధిత అంశాలకు విచారణ జరిపించి తగు చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ ప్రకార్ జైన్ కు సూచించారు. రేషన్ పంపిణీ చౌక ఎండియు వాహనదారులు, రైతు బజార్లో, ప్రత్యేక స్టాల్స్ ద్వారా తక్కువ ధరలకు కందిపప్పు బియ్యం విక్రయిస్తున్న స్టాల్స్ నిర్వాహకులు, వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.

తమ విధి నిర్వహణలో ఆలసత్వం వహించే విధానాన్ని సహించేది లేదని ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలాగా అందరూ సేవ భావంతో పనిచేయాలని సంబంధిత చౌక డిపో రైతు బజార్లు, ఎండియు లకు సూచించారు, మంత్రి నాదెండ్ల మనోహర్ వెంట పలువురు అధికారులు జనసేన పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

కశ్మీర్ ఫైల్స్ తరహాలో విశాఖ ఫైల్స్

- ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

విశాఖపట్నం, మహానాడు:

త్వరలోనే కశ్మీర్ ఫైల్స్ తరహాలో విశాఖ ఫైల్స్ విడుదల చేస్తామని టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. విశా ఖలో వైసీపీ భూదందాలపై ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. విశాఖ భూ ఆక్రమణల్లో సీఎస్ స్థాయిలో పనిచేసిన వ్యక్తులు న్నారని ఆరోపించారు. కొత్తగా ఆక్రమణలకు తావు లేకుండా పంచగ్రామాల సమస్య పరిష్కరిస్తామన్నారు. అభివృద్ధిపైనే సీఎం చంద్రబాబు దృష్టి పెట్టారని ఆయన పేర్కొన్నారు.

సోమశిల డ్యాంని పరిశీలించిన
ఎంపీ, మంత్రులు, ఎమ్మెల్యేలు

- ఆఫ్రాన్ నిర్మాణం, రక్షణ గోడ, ఆలయ మరమ్మతులపై చర్చ
- సోమేశ్వరాలయ స్వామిని దర్శించుకున్న నేతలు

నెల్లూరు, మహానాడు:

నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి.. నెల్లూరు జిల్లాలోని అనంతసాగరం మండలంలో ఉన్న సోమశిల జలాశయాన్ని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, పాశం సునీల్‌కుమార్, కావ్య కృష్ణారెడ్డి, నెలవల విజయశ్రీ, కాకర్ల సురేష్, కురుగొండ్ల రామకృష్ణ, ఇంటూరి నాగేశ్వరరావు కలెక్టర్ ఓ.ఆనంద్ తో కలసి ఆదివారం సందర్శించారు.

సోమశిలలో ఉన్న స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహానికి చేరుకున్న అనంతరం ఆనం సంజీవ రెడ్డి ఎత్తిపోతల పథకం నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం సోమశిల డ్యాం ముందు ఆఫ్రాన్ నిర్మాణం, రక్షణ గోడ, నిర్మాణ పనులు, మరమ్మతులు తదితర ముఖ్య అంశాలను వారు స్వయంగా పరిశీలించి సుదీర్ఘంగా చర్చించారు. సోమశిల జలాశయం లోని అఫ్రాన్, రక్షణ గోడ, నిర్మాణ పనులను, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై అధికారుల్ని అడిగి తెలుసుకున్నారు.

స్థానికంగా పెండింగ్ పనులను మంత్రులకు అధికారులు వివరించారు. అనంతరం స్థానికంగా ఉన్న సోమేశ్వరాలయానికి చేరుకుని స్వామి వారిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలకి ఆలయ అర్చకులు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గత వరదల

కారణంగా దెబ్బతిన్న ఆలయ ప్రాంతాన్ని పరిశీలించి, పునః నిర్మాణానికి చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించారు. అనంతరం అక్కడి నుంచి కండలేరు జలాశయం పరిశీలనకు బయలుదేరారు.

విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తా..

- చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని

చంద్రగిరి, మహానాడు:

విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తానని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. మండలంలోని మాజీ మిలిటరీ ఉద్యోగులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్రాంతి ఉద్యోగుల సంఘం సభ్యులు ఒక్కటై చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానిని ఆదివారం సన్మానించారు. చంద్రగిరి టౌన్‌లోని స్టేట్ బ్యాంక్ (మెయిన్ బ్రాంచ్) ముందర ఉన్న విశ్రాంతి ఉద్యోగులు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశ సభకు చేరుకున్న ఎమ్మెల్యే పులివర్తి నానిని మంగళ వాయిద్యాలతో పండితుల మంత్రోచ్చారణతో పూర్ణకుంభంతో విశ్రాంతి ఉద్యోగులు ఆహ్వానం పలికారు. వినాయక స్వామి గుడి వద్ద పూజలు నిర్వహించి ఆత్మీయ సమావేశ సభ ప్రారంభించారు. పలువురు విశ్రాంతి ఉద్యోగులు ప్రసంగించారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ అనుభవం కలిగిన పెద్దలు నన్ను సన్మానించడం నా అదృష్టంగా భావిస్తున్నాను. విశ్రాంతి ఉద్యోగులు అడిగిన సమస్యలపై స్పందించి అస్తవ్యస్తంగా ఉన్న రహదారులను వారం పది రోజుల్లో పూర్తి చేస్తామని తెలిపారు. కార్యకర్తలు భాస్కర్, భాను లు మృతి చెందినప్పుడు స్మశాన వాటిక పరిస్థితి చూసి ఆరోజే గోవిందధామంకు స్థలం కేటాయించామన్నారు. ప్రస్తుతం జెసిబిలతో క్లీన్ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. చంద్రగిరి విస్తరణ చెందినప్పటికీ 30 సంవత్సరాలు ఎటువంటి అభివృద్ధికి నోచుకోకపోవడం బాధాకరం.

చంద్రగిరి నూరు జంక్షన్ నుంచి శ్రీనివాస మంగాపురం వరకు 80 నుండి 100 అడుగుల రోడ్డు విస్తరింప చేయాలని, గోవిందుని భక్తులకు విశ్రాంతి షెడ్డు లు ఏర్పాటు చేయాలని ఇప్పటికే అధికారులతో చర్చించినట్లు తెలిపారు. చంద్రగిరిలో

అభివృద్ధికి పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. మాజీ మిలిటరీ ఉద్యోగులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్రాంతి ఉద్యోగుల సంఘం సభ్యులు అడిగిన సమస్యలను దగ్గరుండి అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానన్నారు. విశ్రాంతి ఉద్యోగులు ఒక్కొక్కరుగా ఎమ్మెల్యే పులివర్తి నానిని సన్మానించారు.

ఈ కార్యక్రమంలో చంద్రగిరి మండల విశ్రాంతి ఉద్యోగులు, ఉమ్మడి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఇతరులు పాల్గొన్నారు.

శరవేగంగా పారిశుధ్య పనులు

- రెండుసార్లు డయేరియా ప్రాంతాల పర్యటన
- మంత్రి పొంగూరు నారాయణ

పిడుగురాళ్ల, మహానాడు:

పిడుగురాళ్లలో శరవేగంగా జరుగుతున్న పారిశుధ్య పనులు జరుగుతున్నాయని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. డయేరియా ప్రాంతాల్లో పర్యటించిన ఆయన మాట్లాడుతూ... డ్రైన్‌ల పూడికతీత5తో పాటు ఇళ్ల మధ్యలో ఉన్న ముళ్ళ కంపలు, చెత్తని సిబ్బంది తొలగించాం. పట్టణంలోని లెనిన్ నగర్, మారుతి నగర్ లో డయేరియా కేసులు నమోదు కావడంతో డయేరియా ప్రభావిత ప్రాంతాల్లో రెండుసార్లు పర్యటించాం. మూడు రోజుల్లోగా మొత్తం పారిశుధ్యం మెరుగుపరచాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. పిడుగురాళ్లతో పాటు సత్తెనపల్లి, నరసరావుపేట,మాచర్ల, వినుకొండ మున్సిపాలిటీ సిబ్బంది తో అధికారులు పనులు చేయిస్తున్నారు. పారిశుద్ధ్య పనుల్లో 300 మందికి పైగా కార్మికులు,సిబ్బంది పాల్గొన్నారు. వీలైనంత త్వరగా డయేరియాను కట్టడి చేస్తామని అన్నారు. డయేరియా నివారణకు ప్రభుత్వ పరంగా అన్ని చర్యలు తీసుకుంటామని మంత్రి నారాయణ వెల్లడించారు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
5
డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 15, జులై 2024

మానవతను చాటిన మంత్రి సవితమ్మ

- మంగళగిరి దగ్గర ఘోర రోడ్డు ప్రమాదం
- చిన్నారి మృతి, మరో ముగ్గురికి తీవ్రగాయాలు

మంగళగిరి, మహానాడు:

కళ్లముందే తల్లడిల్లిపోతున్న క్షతగాత్రులను చూసి చలించి పోయారు ఆ మంత్రి. నిత్యం బిజీగా ఉండే ఆ మంత్రి తన దారిన తాను వెళ్లిపోకుండా విలవిల్లాడిపోతున్న వారిని ఓదార్చారు. వివరాల్లోకి వెళితే.. గుంటూరు జిల్లా మంగళగిరి బీసీవై పార్టీ కార్యాలయం ఎదురుగా ఆదివారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. లారీని వెనుక నుంచి ఆటో బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో ఓ చిన్నబిడ్డ అక్కడికక్కడే మృతి చెందగా, పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. కళ్ల ముందే కన్నబిడ్డ చనిపోవడంతో ఆ తల్లి తల్లడిల్లింది.

అటువైపుగా వెళుతున్న బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ వెంటనే అక్కడకు చేరుకొని, గాయపడిన వారిని ఆటోలో నుంచి బయటకు తీశారు. బాబు చనిపోయాడు అంటూ విలవిలలాడు తున్న దంపతులను ఓదార్చారు. ఆటోలో ఇరుక్కున్న ప్రయాణి కులను బయటకు తీసి, ఆంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలిం చారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని మానవతను చాటుకున్నారు మంత్రి సవితమ్మ.

క్రైస్తవులకు అండగా ఉంటా..

- ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

నందిగామ, మహానాడు:

క్రైస్తవులకు ఏ అవసరం ఉన్నా, ఏ కార్యక్రమం ఉన్నా అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. నందిగామ ఆర్.సి.ఎం చర్చి సంఘస్తులు ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే సౌమ్య మాట్లాడుతూ... గతంలో తంగిరాల ప్రభాకరరావుతో ఉన్న ఆత్మీయత, అభిమానాలు తనపై సంఘస్తులు చూపుతున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. క్రైస్తవులకు ఏ అవసరం ఉన్నా, ఏ కార్యక్రమం ఉన్నా అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు.

ఆర్.సి.ఎం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యకు ఆత్మీయ సన్మాన

కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ పులుగు విజయ్ కుమార్, ఆర్. సి.ఎం. చర్చి కమిటీ సభ్యులు, సంఘ స్తులతో పాటు పట్టణ పార్టీ నేతలు పాల్గొన్నారు.

అంబులెన్స్ అందించిన పర్వతనేని ఫౌండేషన్

- సీఎం చంద్రబాబు చేతుల మీదుగా ప్రభుత్వానికి అందజేత

అమరావతి, మహానాడు:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి పర్వతనేని ఫౌండేషన్ తరపున అంబులెన్స్ ను అందజేశారు. పర్వతనేని ఫౌండేషన్ – లుగాంగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్తంగా ఉండవల్లిలో సీఎం చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఈ అంబులెన్స్ ను ప్రభుత్వానికి అందజేశారు. దివంగత టీడీపీ నేత కేంద్ర మాజీ మంత్రి పర్వతనేని ఉపేంద్ర 88వ జయంతి సందర్భంగా పర్వతనేని ఫౌండేషన్ నుండి ఆయన తనయుడు పి.వివేక్ ఆనంద్

అంబులెన్స్‌ను అందించారు.

క్రిటికల్ కేర్ వైద్యంలో ఈ అంబులెన్స్ కీలకంగా పని చేస్తుం దని ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు. అంబులెన్స్ అందించిన పర్వతనేని ఫౌండేషన్ సెక్రటరీ, కేంద్ర మాజీ మంత్రి ఉపేంద్ర కుమారుడు వివేక్ ఆనంద్5ను సీఎం చంద్రబాబు అభినందిం చారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ సమయంలో జనరల్ సెక్రటరీగా పని చేసిన పర్వతనేని ఉపేంద్రతో తన అనుబంధాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పర్వతనేని ఉపేంద్ర కుటుంబ సభ్యులు, లుగాంగ్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

శాస్త్రీయ అవగాహన కోసమే పొలం పిలుస్తోంది

- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

శ్రీకాకుళం, మహానాడు:

రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా రైతుల కోసం అమలు చేస్తున్న గుడ్ అగ్రికల్చరల్ ప్రాక్టీసెస్ (GAP), భూసార పరిరక్షణ, భూసార పరీక్ష ఆధారంగా ఎరువుల వాడకం, రాయతీ పై విత్తనాల సరఫరా, గ్రామ స్థాయి లో విత్తనోత్పత్తి, వ్యవసాయ యాంత్రీకరణ, సేంద్రీయ వ్యవసాయం వంటి శాస్త్రీయ అంశాలపై పొలం పిలుస్తోంది కార్యక్రమం ద్వారా అవగాహన కల్పించనున్నామని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య శాఖామాత్యులు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు.

శ్రీకాకుళం జిల్లా నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో ఆదివారం వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులకు మంత్రి అచ్చెన్నాయుడు పలు సూచనలు చేశారు. రైతులకు ఎరువులు, విత్తనాలు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండే విధంగా చూడాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. పారదర్శకంగా రైతులకు సేవలు అందించాలని, సిబ్బంది క్షేత్ర స్థాయిలో అందుబాటులో

ఉండి రైతుల సమస్యలకు సకాలంలో సూచనలు అందించాలని పేర్కొన్నారు.

తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి" సాధించే దిశగా రైతులను ముందుకు నడిపించడానికి "పొలం పిలుస్తోంది". కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు.

రేవంత్ కండకావరంతో మాట్లాడుతున్నారు

- ఆయనకు ముఖ్యమంత్రినన్న సోయి లేదు
- సీఎం రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీపై మండిపడ్డ కేటీఆర్
- రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ నిరుద్యోగులకు క్షమాపణ చెప్పాలి

హైదరాబాద్, మహానాడు:

నిరుద్యోగ యువకులు, విద్యార్థులపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్తీ వ్రంగా మండిపడ్డారు. తన అడ్డగోలు వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకొని యువతకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నిర్లక్ష్యంగా, నిర్లజ్జగా ముఖ్యమంత్రి తన స్థాయికి దిగజారి, అత్యంత దివాళకోరుతనంతో మాట్లాడారని విమర్శించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ...

నిరుద్యోగుల కోసం పోరాటం చేస్తున్న మోతీలాల్ ని సీఎం అవమానించారు. అశోక్ నగర్ కోచింగ్ సెంటర్లకు వెళ్లి ఉద్యోగాలు సంపాదించుకున్న రేవంత్ రెడ్డి అదే కోచింగ్ సెంటర్ల వారిని అవమానించి మాట్లాడుతున్నారు. అందుకే ఈరోజు తెలంగాణ యువత భగ్గుమంటుంది. మమ్మల్ని దించి మిమ్మల్ని గద్దెనెక్కించిన అదే యువత ఈరోజు మిమ్మల్ని ప్రశ్నిస్తుంది. ఎనిమిది నెలల్లో ఇప్పటిదాకా ఒక్క నోటిఫికేషన్ ఇవ్వలేదు. మిగిలిన నాలుగు నెలల్లో ఏ విధంగా రెండు లక్షల నోటిఫికేషన్లు ఇస్తారో చెప్పాలి. మిమ్మల్ని వదిలిపెట్టం. క్షేత్రంలో నిలదీస్తాం. విద్యార్థులతో నిరుద్యోగులతో కలిసి కొట్లాడతాం.

ఇది రాజకీయ పార్టీల సమస్య కాదు... లక్షలాదిమంది యువతకు సంబంధించిన అంశం. ఈ అంశంలో రేవంత్ రెడ్డి ఈగోకి, బేషజాలకు పోకుండా నిర్ణయం తీసుకోవాలి. కండ కావరంతో మాట్లాడడం రేవంత్ రెడ్డి ఆపాలి. నిరుద్యోగులు, విద్యార్థులపై రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలి. రాజకీయ నిరుద్యోగులుగా యువతను రెచ్చగొట్టిన రాజకీయ శక్తులు ముమ్మటికి రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీలే.

గతంలో ఏ పరీక్ష రాస్తుండని రాహుల్ గాంధీ రేవంత్ రెడ్డి నిరుద్యోగులతో దీక్ష చేసిందో చెప్పాలి. అశోక్ నగర్లోని విద్యార్థులను సన్నాసులు అంటున్న రేవంత్ రెడ్డి, మీరు సన్నాసులా, రాహుల్ గాంధీ సన్నాసులు అనే విషయం చెప్పాలి. అశోక్ నగర్లో యూనివర్సిటీలో పిల్లలను ఈడ్చుకు పోతున్న అంశం వాస్తవం కాదా రేవంత్ రెడ్డి చెప్పాలి. రేవంత్ రెడ్డి ఇంకా ప్రతిపక్షంలో ఉన్నట్లుగానే మాట్లాడుతన్నాడు. ఆయన ముఖ్యమంత్రిని అనే విషయాన్ని గుర్తుంచుకొని మాట్లాడితే ఆయనకే మంచిది.

రేవంత్ రెడ్డికి సత్తా ఉంటే చిత్తశుద్ధి ఉంటే ఉద్యోగాల పైన, నోటిఫికేషన్ల పైన, జాబ్ క్యాలెండర్ పైన శ్వేత పత్రం ప్రకటించాలి. నిరుద్యోగులు అడుగుతున్న డిమాండ్లను వెంటనే సానుకూలంగా నిర్ణయం తీసుకోవాలి. గ్రూప్ వన్ మెయిన్స్ రేషియోను 1:100 గతంలో కాంగ్రెస్ ఇచ్చిన

హామీని నెరవేర్చాలి. అక్టోబర్ నవంబర్ 2023లో తెలంగాణ యువతను రెచ్చగొట్టి అప్పటి ప్రభుత్వానికి వ్యతిరేకంగా విద్యార్థులను, నిరుద్యోగులను రెచ్చగొట్టారు. అనేక అవా కులు చావాకులు పేలి, రాజకీయ నిరుద్యోగాన్ని తీర్చుకోవ డానికి రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి యువతను రెచ్చగొట్టారు.

అధికారంలోకి రాగానే వందల నోటిఫికేషన్లు, రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఒక్క సంవత్సరంలో ఇస్తామని నమ్మబలికారు. నోటిఫికేషన్ల తేదీలతో సహా అనేక ప్రక టనలు కూడా ఇచ్చారు. ఇప్పుడు ఒకాయన ముఖ్యమంత్రి అయ్యిండు. ఇంకొక ఆయన జాతీయ స్థాయిలో నాయకుడు అయిండు. కానీ తెలంగాణ నిరుద్యోగులకు దక్కింది శూన్యం. ఇప్పటిదాకా ఒక్క ఉద్యోగాన్ని కానీ నోటిఫికేషన్ కానీ ఇయ్య లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటిదాకా ఒక్క ఉద్యోగాన్ని కూడా నింపలేదు.

అశోక్ నగర్, దిల్ సుఖ్ నగర్, రాష్ట్రంలోని యూని వర్సిటీలో అడుగుతున్న విద్యార్థులు అడుగుతున్నది కాంగ్రెస్ ఇచ్చిన హామీలనే కదా. రెండు లక్షల ఉద్యోగాల గురించి అడుగుతున్నారు. గ్రూప్ 2 గ్రూప్ 3లో పోస్టులను పెంచమని అడుగుతున్నారు. 50వేల ఉద్యోగాలతో వేస్తా మన్న మెగా డీఎస్సీ గురించి అడుగుతున్నారు.

కానీ ఇవి అడుగుతున్న నిరుద్యోగులు, యువకులపై అత్యంత దివాళకోరుతనంతో ముఖ్యమంత్రి మాట్లాడార న్నారు. రెండు లక్షల ఉద్యోగాలు ఎలా ఇస్తారో చెప్పాలి. మిమ్మల్ని మేము అసెంబ్లీలో నిలదీస్తాం. సీఎం రేవంత్ రెడ్డి కండకావరం తగ్గించుకొని ఉద్యోగాల భర్తీ చేపట్టాలి.

అసెంబ్లీలో వాయిదా తీర్మానం ఇస్తాం, లేదంటే అసెంబ్లీనీ స్తంభింపజేస్తాం. నిన్న రేవంత్ రెడ్డి మాట్లాడిన దిక్కుమాలిన మాటలకు క్షమాపణ చెప్పాలి. బక్క జడ్సన్ దొంగ దీక్ష అంటున్నాడు. గతంలో రేవంత్ రెడ్డి ఎలా చేశాడు.

నిరుద్యోగులు సన్నాసులు అంటున్నావ్ మంచిది కాదు. నిన్న రాత్రిదాకా నిరుద్యోగులు ధర్నా చేశారు. హాస్టల్లో ఉన్న వారిని కూడా గొడ్లను ఈడ్చుకెళ్లి నట్టు ఈడ్చుకెళ్లారు. వెంటనే శ్వేత పత్రం విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

ఇరిగేషన్ రంగాన్ని వైసీపీ నిర్లక్ష్యం

- పట్టిసీమ నీటితో కృష్ణా డెల్టాకు సాగు, తాగునీరు
- పట్టిసీమ జలాలు దివిసీమకు విడుదల
- అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

అవనిగడ్డ, మహానాడు:

బ్రిటిష్ వారు సైతం ప్రాధాన్యత ఇచ్చిన ఇరిగేషన్ రంగాన్ని వైసీపీ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. ఆదివారం మోపిదేవి వార్పు వద్దకు కేఈబీ ప్రధాన పంట కాలువ ద్వారా వచ్చిన పట్టిసీమ నీటిని పులిగడ్డ ఆక్విడెక్టు ద్వారా దివిసీమకు విడుదల చేసే మహోత్సవం జరిగింది. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ విచ్చేసి పట్టిసీమ నీటికి ప్రత్యేక పూజలు చేసి దివిసీమకు విడుదల చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టిసీమ నీటితో కృష్ణాడెల్టాకు సాగు, తాగునీరు అందించిన రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. వైసీపీ ప్రభుత్వం పట్టిసీమను నిర్లక్ష్యం చేసిందని, జగన్ పట్టిసీమను వట్టిసీమ అన్నారని గుర్తు చేశారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో ఇరిగేషన్ రంగాన్ని నిర్లక్ష్యం చేయటంతో రాష్ట్రంలోని ఇరిగేషన్ ప్రాజెక్టులన్ని ఖాళీగా ఉన్నాయన్నారు. వైసీపీ పాలకులు పులిగడ్డ ఆక్వి డెక్టును, లాకుల గేట్లను కూడా పట్టించుకోలేదన్నారు. కనీసం మెయింటేనెన్స్ పనులు కూడా చేయని వైసీపీ నిర్లక్ష్యంతో ఎక్కడికక్కడ లాకులు సక్రమంగా పని చేయట్లేదన్నారు.

ఈ పరిస్థితిలో అధికారం చేపట్టిన సీఎం చంద్రబాబు పట్టిసీమను పునరుద్ధరించి కృష్ణా డెల్టాకు గోదావరి జలాలు అందించి డెల్టా రక్షకుడిగా నిలిచారన్నారు. కృష్ణా డెల్టాలో చిట్టచివరి ప్రాంతమైన అవనిగడ్డ నియోజకవర్గానికి చేరిన పట్టిసీమ నీటితో ముందుగా గ్రామాల్లో తాగునీటి చెరువులు నింపి, అనంతరం వ్యవసాయానికి అందిస్తామన్నారు. అదృష్టవశాత్తూ వర్షాలు కూడా ప్రారంభం కావడం ఆనంద దాయకమన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలోనూ చంద్రబాబు ఇరిగేషన్ రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. కానీ గత వైసీపీ ప్రభుత్వ పాలన ముగిసే సమయానికి ఇరిగేషన్ శాఖ దగ్గర చిల్లిగవ్వ కూడా లేని దుస్థితి వచ్చిందన్నారు.

గత ఐదేళ్లలో ఒక్క ఔట్ ఫాల్ స్లూయిజ్ కూడా నిర్మించక పోవటంతో కోడూరు, నాగాయలంక మండలాల్లో నాలుగు వేల ఎకరాలు సాగుకు నోచుకోలేదన్నారు. గత పాలకుల వైఫల్యంతో నష్టపోయిన రైతులు ఆత్మహత్య చేసుకున్న దుస్థితి ఎదురైందన్నారు. ఈ నేపథ్యంలో తమపై గురుతర బాధ్యత పడిందన్నారు. ఈ నియోజకవర్గంలో వైసీపీ నిర్లక్ష్యంగా వదిలేసిన డ్రైనేజీలు, పంటకాలువలు సక్రమంగా పని చేసేలా యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టినట్లు తెలి పారు. కాలువల లాకుల అభివృద్ధికి ప్రతిపాదనలు తయారు

చేయించి వచ్చే ఏడాదికి పటిష్టమైన ఇరిగేషన్ వ్యవస్థ ద్వారా రైతులకు సాగునీరు అందిస్తామన్నారు.

ఏ ఒక్క రైతు ఆత్మహత్య చేసుకోకూడదనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. రైతులకు కష్టం రాకుండా రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతగా పని చేస్తోందన్నారు. ప్రతి చేనుకు నీరు – ప్రతి చేతికి పని నినాదంతో పని చేస్తున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గత వైసీపీ పాలనలో ఆత్మహత్య చేసుకున్న రైతుల కుటుంబాలకు అండగా నిలిచారన్నారు.

కూటమి ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రైతు ప్రయోజనాలకు అత్యధిక ప్రాధాన్యత

ఇస్తూ, రైతులకు ఎలాంటి కష్టం రాకుండా చేయటమే ప్రధాన కర్తవ్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ముందుగా సర్ ఆర్థర్ కాటన్ దొర విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నియో జక వర్గ టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

మొక్కులు తీర్చుకున్న తెదేపా శ్రేణులు

నందిగామ, మహానాడు:

చంద్రబాబు ముఖ్యమంత్రిగా, తంగి రాల సౌమ్య ఎమ్మెల్యేగా విజయం సాధించినందుకు గాను మండల తెదేపా నాయ కులు మొక్కులు తీర్చుకున్నారు. శ్రీ సత్యమ్మ తల్లి అమ్మవారి దేవస్థానంలో చందర్లపాడు మండల క్లస్టర్ ఇంచార్జ్ ఉన్నం నరసింహారావు ఆధ్వర్యంలో 209 కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు.

ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొని సత్యమ్మ తల్లి అమ్మవారి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక



గ్రామ మండల పార్టీ నేతలు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
6
డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 15, జులై 2024

సిగ్గు శరం లజ్జ ఉందా?

- దానం నాగేందర్‌పై మండిపడ్డ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

హైదరాబాద్, మహానాడు:

కాంగ్రెస్ అన్యాయం చేస్తుందని బీఆర్ఎస్‌లో చేరి కేసిఆర్ దయవల్ల రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి, ఇప్పుడు మళ్ళీ కాంగ్రెస్ లో చేరి కేటీఆర్ పై విమర్శలు చేస్తున్నవ్ నీకేమైనా సిగ్గు శరం లజ్జ ఉందా? అని దానం నాగేందర్ పై తీవ్రంగా మండి పడ్డారు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి. తెలంగాణ భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ...

కేటీఆర్‌పై దానం నాగేందర్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నా. తన స్థాయిని మరచి మాట్లాడుతున్నారు. ఇది మంచి పద్ధతి కాదు.

2018 జూన్ 22న బీఆర్ఎస్‌లో చేరినప్పుడు మీరు చెప్పిన మాటలేంటి... కాంగ్రెస్ అన్యాయం చేస్తుంది అని బీఆర్ఎస్‌లో చేరి కేసీఆర్ దయ వల్ల రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. బీడీలు అమ్ముకునే దానం నాగేందర్ ఇన్ని వేలకోట్లు ఎలా సంపాదించావు? నీ ఇంటి చుట్టూ, హైదరాబాద్‌లో చేసిన కబ్జాలు మా దృష్టికి వచ్చాయి.

అన్నీ బయటకు తీస్తాం. పార్టీ మారిన నేతలందరూ రాజీనామా చేసి మళ్ళీ గెలవండి. అమ్ముడు పోయిన వ్యక్తి నీతులు చెబుతున్నాడంటూ దానం నాగేందర్‌పై విమర్శలు గుప్పించారు.

గంగానమ్మ తల్లి ఆలయంలో
మంత్రి లోకేష్ దంపతుల పూజలు

తాడేపల్లి, మహానాడు:

తాడేపల్లిలోని గంగానమ్మతల్లి ఆలయ పునఃనిర్మాణ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ దంపతులు పాల్గొన్నారు. లోకేష్, బ్రాహ్మణిలకు ఆలయ కమిటీ పెద్దలు ఘనస్వాగతం పలికారు. అమ్మవారికి లోకేష్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... సమృద్ధిగా వర్షాలు కురిసి ప్రజలు సుభిక్షంగా ఉండేలా చూడాలని కోరుతూ ప్రతిఏటా ఆషాడమాసంలో గంగానమ్మ తల్లి ఉత్సవాలు నిర్వహించడం హర్షణీయమని అన్నారు. తాడేపల్లికి చెందిన సీనియర్ నేత



దొంతి రెడ్డి సాంబిరెడ్డి నేతృత్వంలో ఇటీవల ఆలయ పునః నిర్మాణం చేపట్టారు. ఆలయ పునర్నిర్మాణాన్ని విజయ వంతంగా పూర్తిచేసిన సీనియర్ నేత దొంతి రెడ్డి సాంబిరెడ్డి, కమిటీ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. ఆలయ అభివృద్ధికి తమవంతు సహాయ,సహకారాలు అందిస్తానని చెప్పారు.

ఈ సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో మంత్రి లోకేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ సమన్వయ కర్త నందం అబదయ్య, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త చిల్లపల్లి శ్రీనివాస్, టీడీపీ తాడేపల్లి టౌన్ అధ్యక్షుడు వల్లభనేని వెంకట్రావు, టీడీపీ, జనసేన, బీజేపి నియోజకవర్గ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

మాజీ మంత్రి అప్పలరాజుపై కేసు నమోదు

పలాస, మహానాడు:

వైసీపీ మాజీ మంత్రి సీదిరి అప్పలరాజుపై కేసు నమోదైంది. గతంలో ఏపీ సీఎం చంద్రబాబు మానసిక పరిస్థితిపై సీదిరి సంచలన వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీలో ఈ వ్యాఖ్యలు చేయడంతో పాటు ఓ వైద్యుడిగా ఆ విషయాన్ని తాను ధృవీకరిస్తున్నాను. చంద్రబాబును ఆస్పత్రికి పంపి మానసిక పరిస్థితి బాగైన తర్వాతే అసెంబ్లీకి అనుమతించాలని చెప్పారు. ఆయన చేసిన వ్యాఖ్యలపై తాజ్జాగా పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష పోలీసులకు ఫిర్యాదు చేశారు.

వర్ష ప్రభావ ప్రాంతాల్లో దాన కిషోర్ పర్యటన

హైదరాబాద్,మహానాడు:

నగరంలోని వర్ష ప్రభావ ప్రాంతాల్లో పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి ఎం దాన కిషోర్ పర్యటించారు. నగరంలోని శేరిలింగంపల్లి, ఖైరతాబాద్‌తో పాటు.. వరద ప్రభావిత ప్రాంతాలైన దుర్గం చెరువు, నెక్టర్ గార్డెన్‌కు వెళ్లారు. జిహెచ్ ఎంసి కమిషనర్ ఆమ్రపాలి, జలమండలి ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడి క్షేత్ర స్థాయిలో పరిస్థితుల్ని అడిగి తెలుసు కున్నారు.

ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్ మాటాడుతూ... భారీ వర్షం నేపథ్యంలో జిహెచ్ఎంసి, జలమండలి అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

జలమండలి ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాల్ని రంగంలోకి దించాలన్నారు. ఈ బృందాలు సమస్యాత్మక ప్రాంతాల్లో పర్యటించి పరిస్థితుల్ని చక్కదిద్దాలని ఆదేశించారు. ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ క్షేత్ర స్థాయిలో పరిస్థితుల్ని తెలుసుకోవాలన్నారు.

గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల

- 15వ ఆర్థిక సంఘం నిధులు 250 కోట్లు
- పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షుడు వై.వి.బి.రాజేంద్రప్రసాద్

మంగళగిరి, మహానాడు:

గ్రామ పంచాయతీల అభివృద్ధికి 15 వ ఆర్థిక సంఘం నిధులు విడుదలయ్యాయని పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షులు వై.వి.బి.రాజేంద్రప్రసాద్ అన్నారు. నిధులు విడుదల చేసిన సీఎం చంద్రబాబు నాయుడు, ఆర్థిక మంత్రి పయ్యా వుల కేశవ్‌లను ఆదివారం కలిసి కృతజ్ఞతలు తెలిపారు. పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర కమిటీ ప్రతినిధులతో కలిసి మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో రాజేంద్రప్రసాద్ మాట్లాడారు.

గ్రామపంచాయతీలకు 15 వ ఆర్థిక సంఘం నిధులు 250 కోట్ల రూపాయల నిధులు విడుదల చేసినందుకు రాష్ట్రం లోని 12,918 గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, మూడున్నర కోట్ల గ్రామీణ ప్రజల తరపున ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్, సర్పంచ్ సంఘాల నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌లకు కృతజ్ఞతలు తెలియజేసి సత్కరించామన్నారు. గత ఐదు సంవత్సరాలుగా వివిధ పద్దుల కింద గత జగన్ ప్రభుత్వం దొంగిలించి, దారి మళ్లించిన వేల కోట్ల నిధులను కూడా రప్పించాలని ముఖ్య మంత్రికి విన్నవించారు.

ఈ కార్యక్రమంలో వై.వి.బి రాజేంద్ర ప్రసాద్ తో పాటు, పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాపరెడ్డి, ఉపాధ్యక్షులు కొత్తపు ముని రెడ్డి, సింగం శెట్టి సుబ్బరామయ్య, చిత్తూరు జిల్లా పంచాయతీ రాజ్ ఛాంబర్ అధ్యక్షుడు చుక్కా ధనుంజయ యాదవ్, పంచాయతీ రాజ్ ఛాంబర్ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ డేగల కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభవన్‌లో అంగరంగ వైభవంగా బోనాలు

- ఉత్సవాలకు హాజరైన సీఎం, మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు
- బోనమెత్తిన మంత్రి సురేఖ, డిప్యూటీ సీఎం సతీమణి, మహిళా ఎమ్మెల్యేలు
- సీఎం రేవంత్ రెడ్డికి ఘనంగా స్వాగతం పలికిన డిప్యూటీ సీఎం
- నల్ల పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు
- కళా విన్యాసాల నడుమ కనుల పండుగగా బోనాల ఊరేగింపు

హైదరాబాద్, మహానాడు:

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు సతీమణి నందిని ప్రజాభవన్ లో ఈరోజు నల్ల పోచమ్మ అమ్మవారికి నిర్వహించిన బోనాల ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ బోనాల ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, విశిష్ట అతిథులుగా రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు వేంరెడ్డి నరేందర్ రెడ్డి లు హాజరయ్యారు. బోనాల ఉత్సవాల్లో పాల్గొనడానికి ప్రజాభవన్ కి విచ్చేసిన సీఎం రేవంత్ రెడ్డికి, రాష్ట్ర మంత్రులకు భట్టి విక్రమార్క దంపతులు పుష్ప గుచ్చాలు అందించి ఘనంగా స్వాగతం పలికారు.

ఆలయ పండితులు బోనాలకు, మహంకాళి అమ్మవారి ఘటానికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మంత్రి కొండ సురేఖ, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సతీమణి నందిని, ఎమ్మెల్యే ఎన్ ఉత్తం పద్మావతి, తదితర మహిళ ప్రజా ప్రతినిధులు బోనం ఎత్తుకోగా సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలు మహంకాళి అమ్మవారి ఘటాన్ని ఇంట్లో నుంచి బయటకు తీసుకువచ్చి జోగిని తలపై ఎత్తారు. డిప్యూటీ సీఎం నివాసం నుంచి ప్రజాభవన్ ఆవరణలో ఉన్న నల్ల పోచమ్మ దేవాలయం వరకు డబ్బు చప్పుళ్ళు, పోతురాజుల విన్యాసాల మధ్య బోనాలను ఎత్తుకెళ్లారు. అనంతరం అమ్మవారికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దంపతులు బోనంలో ఉన్న నైవేద్యాన్ని సమర్పించారు.

సీఎం ప్రత్యేక పూజలు

ప్రజాభవన్‌లోని నల్ల పోచమ్మ దేవాలయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్ శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సలహాదారు వేంరెడ్డి నరేందర్ రెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షులు రోహిణి రెడ్డి తదితరులు ప్రత్యేక పూజలు చేశారు. తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా సురక్షితంగా ఉండాలని సమృద్ధిగా వర్షాలు కురిసి పాడి పంటలతో రాష్ట్రం విలసిల్లాలని అమ్మవారిని వేడుకున్నారు. ప్రత్యేక పూజల అనంతరం ఆలయ పండితులు ముఖ్య మంత్రికి, రాష్ట్ర మంత్రులకు వేద ఆశీర్వచనం చేశారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్, ఆది శ్రీనివాస్, శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్, వీర్లపల్లి శంకర్, శ్రీహరి, గణేష్, కాలే యాదయ్య, మక్కాన్ సింగ్ ఠాగూర్, ఎన్ ఉత్తం పద్మావతి, పర్ణిక రెడ్డి, మదన్మోహన్రావు, రామ్మోహన్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ, విజయ రమణారావు, మాజీ ఎమ్మెల్యే కేవీఆర్, కార్పొరేషన్ చైర్మన్లు రాయల నాగేశ్వరరావు, నాయుడు సత్యం తదితరులు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 15, జులై 2024

ప్రజా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ప్రజా కూటమి పాలన

◆ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

కంచికచర్ల,

ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య విజయోత్సవ ర్యాలీ నిర్వ హించారు. 27వేల పైచిలుకు భారీ మెజారిటీతో తంగిరాల విజయం సాధించిన నేపథ్యంలో తొలిసారిగా కునికినపాడు గ్రామంలోకి వచ్చేసిన తరుణంలో నాయకులు, కార్యకర్తలు ఆనందంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. తెలుగు మహిళలు అభి నందనలు తెలిపారు.

తెలుగుదేశం, జనసేన, బీజేపీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వచ్చి తంగిరాల సౌమ్యకు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ప్రజల నమ్మకాన్ని

వమ్ముచేయమన్నారు. ఇంతటి భారీ మెజార్టీని ఇచ్చిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు.

అత్యాచార ఘటనపై
హోం మంత్రి సీరియస్

విజయవాడ,మహానాడు:

విజయనగరం జిల్లా రామభద్రపురం మండలంలోని ఓ గిరిజన గ్రామంలో ఆరు నెలల చిన్నారిపై అత్యాచారం చేసిన ఘటనపై హోం మంత్రి వంగలపూడి అనిత ఆరా తీశారు. విజయనగరం ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి గజపతి రాజుతో ఆమె ఫోన్లో మాట్లాడారు. జిల్లా ఎస్పీ, పోలీస్ అధికారులతో కూడా మాట్లా డిన ఆమె.. ఘటనపై పూర్తి వివరాలు అందజేయాలని ఆదేశిం చారు. ఇలాంటి ఘటనలపై చర్యలు చాలా కఠినంగా ఉంటుందని హెచ్చరించారు.

ఆహ్వానం లేకుండా అంబానీ పెళ్లికి వెళ్లిన
ఏపీ యూట్యూబర్ అరెస్ట్

అనంత్ అంబానీ, రాధిక మర్చంట్లు పెళ్లికి ఇద్దరు వ్యక్తులు ఆహ్వానం లేకుండా వెళ్లారు. వారిపై ముంబై పోలీసులు కేసు నమోదు చేసి అదుపులోకి తీసు



కున్నారు. వారిలో ఒకరు యూట్యూబర్ వెంకటేష్ నరసయ్య అల్లూరి(26) కాగా, లుక్మాన్ మహ్మద్ షఫీ (28) అనే వ్యక్తి తనను తాను వ్యాపారవేత్తగా ప్రకటించుకున్నాడు. ఏపీ నుంచి పెళ్లికి వచ్చినట్లు వారు చెప్పారు. వారికి నోటీసులిచ్చిన అనంతరం పోలీసులు విడుదల చేశారు.

టీడీపీ నేత రామకృష్ణ మృతికి
చంద్రబాబు, లోకేష్ సంతాపం

అమరావతి,మహానాడు:

ఎన్టీఆర్ జిల్లా, గొల్లపూడికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నె రామకృష్ణ మృతి పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యా, ఐటీ

శాఖ మంత్రి లోకేష్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రామకృష్ణ హఠాన్మరణం తనను షాక్ కు గురిచేసిందని అన్నారు.

తెలుగుదేశం పార్టీలో కీలకమైన ఓటర్ వెరిఫికేషన్ విభాగంలో రామకృష్ణ ఎంతో క్రియాశీలకంగా, సమర్థవంతంగా పనిచేశారని అన్నారు. ఓటర్ వెరిఫికేషన్ లో మంచి అనుభవం ఉన్న రామకృష్ణను అంతా ఓటర్ రామకృష్ణగా పిలిచేవారని అన్నారు. రామకృష్ణ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులకు సీఎం చంద్రబాబు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

కువైట్లో తెలుగు కార్మికుడి ఆవేదన

◆ స్పందించిన మంత్రి లోకేశ్

◆ బాధితుడిని రాష్ట్రానికి తీసుకొస్తామని హామీ

అమరావతి, మహానాడు:

కువైట్‌లో వేధింపులకు గురై దుర్భర జీవితం గడుపుతున్నామన్న తెలుగు కార్మికుడి వీడియోపై మంత్రి లోకేశ్ స్పందించారు. తనకు సాయం చేయకపోతే చావే దిక్కంటూ బాధితుడు సామాజిక మాధ్యమంలో వీడియో పోస్ట్ చేశాడు. వీడియోలోని వ్యక్తిని గుర్తించామని తెలుగుదేశం ఎన్ఆర్ఐ బృందం ఆయనను చేరుకుందని మంత్రి తెలిపారు. కేంద్ర సహకారంతో బాధితున్ని రాష్ట్రానికి తీసుకొస్తామని హామీ ఇచ్చారు. మంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి నారా లోకేష్ ప్రజా సమస్యలపై దృష్టి పెట్టారు. తన దృష్టికి వచ్చిన సమస్యలపై వెంటనే స్పందించి వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఆయన మంగళగిరి నియోజకవర్గంలో ప్రజా దర్బార్ కార్యక్రమం సైతం ఏర్పాటు చేశారు. ప్రజల నుంచి అనూహ్య రీతిలో స్పందనతో ఈ కార్యక్రమం కొనసాగుతోంది.

ప్రతి ఒక్కరి నుంచి వినతులను స్వీకరిస్తున్న లోకేశ్ వాటి పరిష్కారానికి కృషి చేస్తామని భరోసా ఇస్తున్నారు. కేవలం మంగళగిరి నియోజకవర్గంలోని సమస్యలపై మాత్రమే కాక తన దృష్టికి వచ్చిన పలు సమస్యలపై ఆయన స్పందించి పరిష్కారాలపై కృషి చేస్తున్నారు.

ఘనంగా కైకలూరులో ప్రజాప్రతినిధుల అభినందన సభ

కైకలూరు, జూలై 14,మహానాడు:

ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఘన విజయం సాధించిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్, కైకలూరు ఎమ్మెల్యే డా.కామినేని శ్రీనివాస్ అభినందన సభ ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ కేంద్రం నుండి జల్ జీవన్ పథకం ద్వారా నిధులు మంజూరు చేయించి కైకలూరులో త్రాగునీటి సమస్య పరిష్కారిస్తానని, కొల్లేరు పక్షుల సంరక్షణ, అందమైన పర్యటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని, త్వరలో పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామన్నారు. ఏలూరులో వందేభారత్ రైలు స్టాపు ఏర్పాటుకు కేంద్రంతో మాట్లా డటం జరిగింది త్వరలో ఏలూరులో వందే భారత్ రైలు ఆగుతుంది అని తెలిపారు.

భద్రాచలం-కొవ్వూరు రైల్వేలైను ప్రాజెక్టు పూర్తికి కృషి చేస్తున్నానన్నారు. చదువుతున్న యువతకు తరచుగా జాబ్ మేళా నిర్వహించి ఉద్యోగావకాశాలు కల్పిస్తానన్నారు. ఏలూరు లోని జిల్లా కేంద్ర ఆసుపత్రిని కేంద్ర నిధులతో ఆధునికరిస్తానన్నారు. ఎంపీ లాడ్స్ నిధులతో నాయీబ్రాహ్మణులకు, బిసీ లకు కల్యాణ మండపాలు నిర్మిస్తామన్నారు. పామాయిల్ రైతులకు

టన్నుకు మద్దతు ధర 17,000/- సాధిస్తానని మహేష్ కుమార్ గారు హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారధి, గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర , మాజీ యంఎల్సీ కమ్మిలి విఠల్, మాజీ యంఎల్ఎలు ఘంటా మురళీ రామకృష్ణ, వెంకటేశ్వరరావు, వేలాదిగా కూటమి నాయ కులు, కార్యకర్తలు తరలి వచ్చారు, అంతకు ముందు కైకలూరు ప్రధాన రహదారుల్లో ఘనంగా విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.

కుల మతాల వైషమ్యాలకు వైసీపీ భారీ కుట్ర!

◆ సాంప్రదాయాలను అవమానించారు

◆ ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

◆ బ్రాహ్మణ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు సిరిపురపు శ్రీధర్

అమరావతి, మహానాడు:

సాంప్రదాయాలను అవమానించి, కుల మతాల వైషమ్యాలకు వైసీపీ భారీ కుట్ర పన్నిందని, దీనిపై ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బ్రాహ్మణ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు సిరిపురపు శ్రీధర్ శర్మ అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో అయన మాట్లాడుతూ... ఉభయ తెలుగు రాష్ట్రాల్లో గత పది సంవత్సరాల నుంచి బ్రాహ్మణ జాతి5పై కక్షపూరి తంగా కించపరుస్తూ అవమానిస్తూ కొంతమంది తెలుగు రాష్ట్రాల్లో కొన్ని విదేశీ సంస్థల కింద పనిచేస్తూ బ్రాహ్మణ జాతిని సనాతన ధర్మాన్ని మంటగలిపే ప్రక్రియ వైసిపి అధిష్టానం ఆధ్వర్యంలో చేపట్టారన్నారు.

ముఖ్యంగా కంచె ఐలయ్య హైదరాబాద్, భైరి నరేష్ తెలంగాణలో, కత్తి పద్మారావు పొన్నూరు, పైలా దాస్ పార్వతీపురం, రామదేవర దాస్ చిత్తూరు లాంటి వాళ్ళు బ్రాహ్మణ సనాతన ధర్మ వ్యతిరేకులుగా సోషల్ మీడి యాలో పోస్టులు పెడుతూ సభ్య సమాజంలో అల్ల కల్లోలం సృష్టిస్తూ లా అండ్ ఆర్డర్ ప్రాబ్లం తీసుకు వస్తున్నారని వీరి వెనుక ఉభయ కమ్యూనిస్టు పార్టీలు, వైసిపి పార్టీ, కొన్ని వైష్ణవ పీఠాదిపతులు, విదేశీ సంస్థలు ఉండి బ్రాహ్మణ సమాజాన్ని, స్మార్త ఆగమాన్ని కించ పరుస్తూ దేవీ, దేవతలను దూషిస్తూ తప్పుడు సమా చారాన్ని ప్రచారం చేస్తున్నారన్నారు.

దేశంలో ఒక బ్రాహ్మణ జాతిని నిర్మూలిస్తే సనాతన ధర్మ సాంప్రదాయాలు కనుమరుగు చేయొచ్చనే కుట్రతోనే ఈ వ్యవహారాలన్నీ చేస్తూ పోతున్నారని, ఎవరు ఎన్ని కుట్రలు చేసిన బ్రాహ్మణ జాతిని సనాతన ధర్మాన్ని సాంప్రదాయాలను భారతదేశంలో నిర్మూలించ లేరని అది ఎవరి వల్ల సాధ్యం కాదని ఈ దేశంలో రుజువు అయిందని, గతంలో అనేకమంది విదేశీ, పరమత రాజులు, మేధావులు కవులు, రచయితలు ఎన్నో కుట్రలు చేసిన బ్రాహ్మణ జాతి మనుగడుపు సనాతన ధర్మానికి ఎటువంటి నష్టము కష్టము కలగలేదని భవిష్యత్తులో కూడా కలగదని శ్రీధర్ తెలియజేశారు.

గతంలో కంచ ఐలయ్య, కత్తి పద్మారావు వెనుక కమ్యూనిస్టు పార్టీ నేతలు, విదేశీ క్రిస్టియన్,ముస్లిం సంస్థలు బ్రాహ్మణ జాతి నిర్మూలనే ధ్యేయంగా వారికి జీతాలు ఇచ్చి పోషించాయని ఇప్పుడు వైష్ణవ పెట్టుడు పీఠాలు, వాటి పీఠాధిపతులు కలసి పైలాదాస్, రామ దేవరదాస్ తదితర వ్యక్తులను ఎంచుకొని బ్రాహ్మణ జాతిపై, సనాతన ధర్మాలపై సోషల్ మీడియాలలో విషం కక్కిస్తున్నారని, దీన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని, గతంలో ఇటువంటి వ్యక్తులైన కంచ ఐలయ్య, కత్తి పద్మారావు లాంటి వారిపై తాము పోరాటాలు చేసి వారి నోళ్లు మూయించామన్నారు.

ఇప్పుడు కొత్తగా మన్యం జిల్లా నుంచి పైల దాస్, చిత్తూరు జిల్లా నుంచి రామదేవరదాస్ లాంటి వ్యక్తులు తయారయ్యారని ఇది ఎంత మాత్రం సభ్య సమాజంలో కరెక్ట్ కాదని, అన్ని కులాలు మతాలు కలిసి మెలిసి జీవిస్తున్న ఈ సమాజంలో బ్రాహ్మణ జాతిని నిర్మూలనే ధ్యేయంగా కొన్ని విదేశీ క్రిస్టియన్, ముస్లిం సంస్థల ఆధ్వర్యంలో ఈ వైష్ణవ పీఠాల కింద ఈ వ్యక్తులు పని చేస్తున్నారని, వాటికి ఎన్నో ఆధారాలు వద్ద ఉన్నాయని.. తెలుగు రాష్ట్రాల్లో ఉన్న క్రిస్టియన్, ముస్లిం, హిందూ సమాజం మధ్య విభేదాలు సృష్టించేందుకు ఈ పీఠాలు, ఈ వ్యక్తులు విదేశీ ఆర్థిక సంబంధాలతో పని చేస్తున్నారని, కొత్తగా ఎన్నికైన రాష్ట్రల ప్రభుత్వాల మీద ఇలాంటి వివాదాల ద్వారా డిఫెన్స్ లో పడేయడానికి కుట్ర పన్నారని, వీటిపైన ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించాలని శ్రీధర్ డిమాండ్ చేశారు.

తక్షణమే ఇటువంటి వారిపైన తక్షణమే చర్యలు తీసుకుని సమాజంలో లా అండ్ ఆర్డర్ ప్రాబ్లం రాకుండా, కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్య ఉద్యమాలు వచ్చే ప్రమాదం ఉందని శ్రీధర్ హెచ్చరించారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో బ్రాహ్మణ సమాజం మిగిలిన వర్గాలను కలుపుకొని దీని పైన ఎక్కడ కక్కడ ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లాలని, చట్టపరంగా పోలీసు కేసులు నమోదు చేయించాలని, బ్రాహ్మణ సమాజం సభ్య సమాజంతో కలిసి సమిష్టిగా ఉద్యమాలు చేయాలని శ్రీధర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అర్చక సేవా సంఘ రాష్ట్ర కార్యదర్శి జంధ్యాల రామ లింగేశ్వర శాస్త్రి, ఎండపల్లి శబరి, వంగవీటి చైతన్య, చిలుమూరు ఫణి, వడ్డమాను ప్రసాదు తదితర బ్రాహ్మణ నాయకులు పాల్గొన్నారు.

గొప్పోళ్ల లగ్గాలు గొప్పగనే ఉంటాయి. వారికి ఇచ్చే గిఫ్టులు.. వారు ఇచ్చే రిటర్ను గిఫ్టులూ గొప్పగానే ఉంటాయి. ఎంత గొప్పగా అంటే.. 2 కోట్ల విలువైన వాచీలు రిటర్ను గిఫ్టులు ఇచ్చేంత గొప్పగా! అంబానీ వారింట జరిగిన లగ్గంలో అదే జరిగింది. ఇక చదవండి.

గొప్పోడి లగ్గానికి గొప్ప గిఫ్టులు

◆ రూ. 2 కోట్ల వాచీ గిఫ్ట్‌గా ఇచ్చిన అనంత్ అంబానీ

◆ షారూఖ్, రణ్‌వీర్ తదితరులకు గిఫ్ట్‌గా ఇచ్చిన అనంత్ అంబానీ

◆ లగ్జరీ వాచీలకు పేరెన్నికగన్న అడమోర్స్ పిగ్యుట్

◆ వాచీలతో ఫొటోలు, వీడియోలకు పోజులు

(శివ శంకర్ చలువాది)

ముంబై: రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముకేశ్ అంబానీ చిన్న కుమారుడు అనంత్ అంబానీ-రాధిక మర్చంట్ వివాహం ఈ నెల 12 ఘనంగా జరిగింది. గతేడాది

డిసెంబర్‌లో ఎంగేజ్‌మెంట్ తర్వాత దాదాపు ఏడు నెలలపాటు అంబానీ ఇంట వేడుకలు జరిగాయి. ముంబైలోని జియో వరల్డ్ కన్వెన్షన్‌లో వివాహంతో అనంత్-రాధిక ఒక్కటయ్యారు.

ఆశీర్వాద వేడుకకు భారత ప్రధాని మోదీ, ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, హాలీ వుడ్, బాలీవుడ్, టాలీవుడ్ ప్రముఖులు, టీమిండియా క్రికెటర్లు సహా ప్రపంచం నలుమూలల నుంచి వేలాది మంది అతిథులు హాజరయ్యారు.

తాజాగా ఇప్పుడు ఈ వేడుకకు సంబంధించిన మరో వార్త వైరల్ అవుతోంది. తనకు స్నేహితులైన బాలీవుడ్ నటులు షారూఖ్‌ఖాన్, రణవీర్‌సింగ్, షికర్ పహారియా, వీర్ పహారియా, మీజాన్ జాఫరి తదితరులకు వరుడు అనంత్ అంబానీ ఒక్కొక్కరికీ రూ. 2 కోట్ల విలువైన రిస్ట్ వాచ్‌లు గిఫ్ట్‌గా ఇచ్చారట. ఇందుకు సంబంధించిన ఫొటోలు వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

లగ్జరీ వాచీలకు పేరెన్నికగన్న అడమోర్స్ పిగ్యుట్ రాయల్ ఓక్ క్యాలెండర్ లిమిటెడ్ ఎడిషన్ వాచీలను వీరు బహుమతిగా అందుకున్నారు. అనంతరం అందరూ కలిసి చేతికి ధరించిన వాచీలు చూపిస్తూ ఫొటోలు, వీడియోలకు పోజిచ్చారు. ఇందుకు సంబం ధించిన వీడియోలో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | సోమవారం 15, జులై 2024

ఘనంగా ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు జన్మదిన వేడుకలు

పల్నాడు, మహానాడు:
పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి గోనుగుంట్ల కోటేశ్వరరావు, రాష్ట్ర డాక్టర్ సెల్ ఉపాధ్యక్షులు కడియాల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జీవి ఆంజనేయులు వినుకొండ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా సేవలందించడమే గాకుండా, ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా శివ శక్తి లీలా ఫౌండేషన్ ద్వారా ఎంతోమంది పేద ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు.

ఆయన నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించి, మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో నాయకులు గొట్టిపాటి జనార్ధన్ బాబు, షేక్ మన్నాన్ షరీఫ్, కుమ్మెత కోటిరెడ్డి, షేక్ రఫీ, కోట నాగ సుధీర్, గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జీవీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కొమ్మాలపాటి

వినుకొండ, మహానాడు:
కల్మషం లేని వ్యక్తిత్వం, ప్రజల మేలుకోరే మనస్తత్వం, మచ్చలేని నాయకుడు వినుకొండ శాసనసభ్యులు, శివశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపకులు జీవీ. ఆంజనేయులు 59వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొమ్మాలపాటీ శ్రీధర్ వినుకొండ పట్టణంలోని జీవీ ఆంజనేయులు నివాసంలో కలసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

జీవీకిమంత్రి పదవి ఇచ్చి గౌరవించాలి

మహానాడు మీడియా అధినేత బోడేపూడి సుబ్బారావు

ఘనంగా జీవీ ఆంజనేయులు జన్మదినోత్సవం

గుంటూరులో వనమహోత్సవం చేపట్టిన తెదేపా నేతలు

పల్నాడు ప్రజల ఆకాంక్ష జీవీ ఆంజనేయులు

గుంటూరు, మహానాడు:
పల్నాడు తరఫున ప్రజల ఆకాంక్షగా ఉన్న వినుకొండ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులుకు చంద్రబాబు కూటమి ప్రభుత్వం మంత్రి పదవి ఇచ్చి గౌరవించాలని టీడీపీ నేత బోడేపూడి సుబ్బారావు అన్నారు. జీవీ ఆంజనేయులు జన్మదిన మహోత్సవం సందర్భంగా గుంటూరులో వనమహోత్సవం చేపట్టారు. మహానాడు మీడియా అధినేత బోడేపూడి సుబ్బారావు ఆధ్వర్యంలో వికాస్ నగర్ మూడవ లైన్‌లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు.

ఈ సందర్భంగా బోడేపూడి సుబ్బారావు మాట్లాడుతూ రెండు శతాబ్దాలుగా ప్రజా జీవితంలో ఉండి ప్రజలకు సేవ చేస్తూ ప్రజా నాయకుడిగా పేరు ఉన్న జీవీ ఆంజనేయులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. పల్నాడు

అధ్యక్షుడిగా పార్టీని ముందుకు నడిపిస్తూ, సార్వత్రిక ఎన్నికల్లో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు పార్లమెంటు నియోజకవర్గం గెలిపించిన మహా నాయకుడు జీవీ ఆంజనేయులు అని కొనియాడారు.

పల్నాడు తరఫున ప్రజల ఆకాంక్షగా ఉన్న జీవీ ఆంజనేయులుకు చంద్రబాబు కూటమి ప్రభుత్వంలో మంత్రి పదవి ఇచ్చి గౌరవించాలని ఆకాంక్షించారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా వినుకొండలో కంటి వైద్య శిబిరం వేలాది మందికి నిర్వహిస్తూ ప్రజా నాయకుడిగా మరోసారి పేరు తెచ్చుకున్నారని అన్నారు

ఆయన ఆశయాలు ముందుకు తీసుకువెళ్లేందుకు గుంటూరులో ఉంటున్న వినుకొండ వాసుల సమక్షంలో ఇక్కడ కూడా వనమహోత్సవాన్ని చేపట్టామని ఆయన వివరించారు. చంద్రబాబు నాయుడు సహకారంతో వినుకొండను అభివృద్ధి పథంలో నడిపించాలని సుబ్బారావు గారు కోరారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బోడేపూడి సుబ్బారావుతో పాటు గంగినేని గురుస్వామి, ప్రత్తిపాటి ప్రసాద్, మొక్కపాటి రవీంద్రబాబు, గంగినేని వెంకట రామారావు, వజ్జా వీరాంజనేయులు, పాపసాని నాగేశ్వరరావు, గమిడి కోటేశ్వరరావు, మలినేడు బుజ్జి, బుచ్చిబాబు, రామినేని లక్ష్మీకాంత్ తదితరులు పాల్గొని మొక్కలు నాటారు.

కల్మషం లేని వ్యక్తి జీవి ఆంజనేయులు

- ఘనంగా జీవి ఆంజనేయులు జన్మదినోత్సవ వేడుకలు

వినుకొండ, మహానాడు:
కల్మషం లేని వ్యక్తిత్వం, ప్రజల మేలుకోరే మనస్తత్వం, మచ్చలేని నాయకుడు వినుకొండ శాసనసభ్యులు, శివశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపకులు జీవీ. ఆంజనేయులు 59వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని నియోజకవర్గంలో గ్రామ, గ్రామాన పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పట్టణంలోని ఏనుగుపాలెం రోడ్డులో ఉన్నటువంటి శ్రీ కాశీనాయన ఆశ్రమం నందు టిడిపి సీనియర్ నాయకులు మక్కెన కొండలు యువ నాయకులు వీరాంజనేయులు ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జీవి ఆంజనేయులు మాజీ శాసన సభ్యులు మక్కెన మల్లికార్జునరావులు హాజరయ్యారు. తొలుత ఆశ్రమంలో పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జీవి మాట్లాడుతూ నా జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని నియోజకవర్గంలో అభిమానులు, నాయకులు చేపడుతున్నటువంటి సేవా కార్యక్రమాలను చూస్తే సంతోషంగా ఉందన్నారు. నాకు ఇంతటి ఘన విజయాన్ని అందజేసిన ప్రజల రుణం ఎప్పటికీ తీర్చుకోలేనిది అన్నారు.

నియోజకవర్గంలోని ప్రజలతోపాటు రాష్ట్రంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు. అదేవిధంగా మక్కెన కొండలు, దావులూరి వీరాంజనేయులు ఇదే విధంగా సేవా కార్యక్రమాలను కొనసాగించాలని అభినందించారు. అనంతరం మక్కెన మల్లికార్జునరావు మాట్లాడుతూ ఆ దేవుడు మనకు ఇచ్చిన అదృష్టం ఆ పుణ్య దంపతులైన జీవి ఆంజనేయులు,లీలావతి లు గత 25 సంవత్సరాలుగా నియోజకవర్గంలో అందిస్తున్నటువంటి సేవా కార్యక్రమాలు చూస్తుంటే ఇక్కడి ప్రజలు నిజంగా చాలా అదృష్టవంతులు అనిపిస్తుంది. వారి సేవా కార్యక్రమాలు ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు.

ఈ కార్యక్రమంలో నాదెండ్ల వెంకటరామయ్య, మక్కెన వెంకట్రావు, మాదాల కృష్ణ, సూరాబత్తిన హనుమంతరావు, మాదినేని ఆంజనేయులు, దావులూరి వెంకయ్య బాబు, మల్లాది శ్రీనివాసరావు మరియు తెదేపా నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

నా కుటుంబం ప్రజా సేవకు అంకితం : ఎమ్మెల్యే జి.వి

- నా తనయుడు హరీష్ పేదలకు సేవ చేస్తాడు
- పేద ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి
- శాశ్వతంగా తాగునీటి సమస్యను పరిష్కరిస్తాం

వినుకొండ, మహానాడు:
తన కుటుంబం ప్రజా సేవకు అంకితం అని, వారసత్వంగా తన తనయుడు హరీష్ కూడా శివశక్తి ఫౌండేషన్ ద్వారా పేదలకు సేవ చేస్తాడని ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు స్పష్టం చేశారు.

జిబి ఆంజనేయులు పుట్టినరోజు సందర్భంగా ఆదివారం పట్టణంలోని గంగినేని ఫంక్షన్ హాల్ నందు శంకర కంటి ఆసుపత్రి పెదకాకాని, జిల్లా అందత్వ నివా రణ సంస్థ గుంటూరు, శివశక్తి లీల అంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి శుక్లముల వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జీవి ఆంజనేయులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చానని, అనేక వడిదుడుకులు, సాధక బాధలు ఎన్నో అనుభవించానని, పేదల కష్టనష్టాలు చూసి సేవ చేయాలని అంకిత భావంతో ముందుకు వచ్చాను అన్నారు. తన తల్లి దండ్రులు పేదరికంలో కూడా నన్ను కష్టపడి చదివించి ప్రయోజకుడ్ని చేశారని, విద్యార్థి దశనుండే పేదలకు సేవ చేయాలని లక్ష్యంతో ముందుకు సాగానన్నారు. శివశక్తి ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ, నూతన నుండి కూడా నిధులు తీసుకువచ్చి పేద ప్రజలకు అభివృద్ధి కార్యక్రమాలు చేయాలని లక్ష్యంతో తాను రాజకీయాల్లోకి వచ్చానని తన సేవాభావాన్ని, మంచితనాన్ని గుర్తించి వినకుండా నియోజకవర్గ ప్రజలు మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించి ఎంతో ఆచరించారని తన ఆజన్మాంతం నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉన్నానని అన్నారు.

తన శక్తి వంచన లేకుండా పల్నాడు ప్రజల అభివృద్ధికి కృషి చేస్తానని, అందుకు అందరి సహాయ సహకారాలు ఆశీస్సులు ఉండాలని కోరారు. ఎప్పటికీ నా కుటుంబం సేవా కార్యక్రమాలను అందిస్తుందని, నా తనయుడు హరీష్ బాబు కూడా చెప్పడం జరిగిందని, ఇష్టం ఉంటే రాజకీయాల్లోకి రా.. లేదంటే మానుకో.. కానీ ప్రజలకు సేవలు అందించడం వారసత్వంగా

చేయాలని అది మన కుటుంబ బాధ్యత అని, నా కొడుకు తర్వాత నా మనవడు అలా నా వారసత్వం అంతా ప్రజలకు సేవ చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. తాను చేస్తున్న ప్రజా సేవకు తన భార్య లీలావతి అందిస్తున్న సహకారం అభినందనీయమని అన్నారు.

వినుకొండలో శాశ్వతంగా త్రాగునీటి సమస్యను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని 13 లక్షల కోట్లు అప్పుల్లో నెట్టవేసిందని, ఐదేళ్లలో అభివృద్ధి శూన్యమన్నారు. నేడు సీఎం చంద్రబాబు నాయుడు ప్రజల కోసం రాష్ట్ర అభివృద్ధి కోసం కష్టపడుతూ అధికారులతో పనిచేస్తుందన్నారు. రాష్ట్రంలో పేదరిక నిర్మూలన చంద్రబాబు నాయుడు తోనే సాధ్యపడుతుందని, 3వేలు ఉన్న పెన్షన్ ని ఒక్కసారిగా వెయ్యి పెంచి 4వేలు చేస్తూ పెండింగ్ 3వేలు కలిపి 7వేల రూపాయలు పెన్షన్ ఇచ్చిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. జన సేన బిజెపి టిడిపి కూటమి ప్రభుత్వంలో రాష్ట్రాభివృద్ధి శరవేగంగా ముందుకు వెళుతుందని ప్రజలందరూ సహాయ సహకారాలు అందించాలని కోరారు.

మరో ముఖ్య అతిథిగా పాల్గొన్న నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ అరవింద బాబు మాట్లాడుతూ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ప్రజలకు అందిస్తున్న సేవలు మరువలేని అన్నారు. పల్నాడు జిల్లాలో టిడిపి అభ్యున్నతికి జీవి కృషి ఎనలేనిదని కొనియాడారు. ఎన్నికలకు ముందు పలనాడు జిల్లాలో ఏడు అసెంబ్లీ స్థానాలు గెలిపిస్తానని చెప్పిన జీవి తన శక్తి వంచన లేకుండా కష్టపడి అభ్యర్థుల గెలుపుకు కృషి చేశారని తెలిపారు. నరసరావుపేట మాచర్ల నియోజకవర్గాల్లో టిడిపి గెలుపుకు జీవి ఆంజనేయులు అందించిన కృషి మరువలేనిదన్నారు. 20 సంవత్సరాల తర్వాత నరసరావుపేటలో టిడిపి విజయకేతనం ఎగురవేసిందని, ఎన్నో కష్టాలు పడ్డామని, తమ కష్టాల పట్ల జీవి ఆంజనేయులు అండగా నిలిచి ఆదుకున్నారని తెలిపారు.

నరసరావుపేటలో అరవింద్ బాబును గెలిపిస్తానని చెప్పి నాకు సీటు ఇప్పించి జీవీ ఆంజనేయులు గెలిపించాలని డాక్టర్ అరవింద బాబు స్పష్టం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున రావు, టిడిపి రాష్ట్ర ఆర్గనైజర్ సింహాద్రి యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కిరణ్, టిడిపి నాయకులు గంగినేని ఆంజనేయులు, నాగేశ్వరరావు, రాపర్ల జగ్గారావు, పివి సురేష్ బాబు, ముత్తినేని ఏడుకొండలు, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు, సర్పంచులు, టిడిపి ముఖ్య నాయకులు, యూనిట్, క్లస్టర్ ఇన్చార్జులు, తదితరులు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | సోమవారం 15, జులై 2024

తెలంగాణ ముఖ్యమంత్రి సీఎం రేవంత్‌తో
మెగా సుప్రీమ్ హీరో సాయి దుర్గ తేజ్ భేటి!

తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు సీఎం రేవంత్ రెడ్డితో, మెగా సుప్రీమ్ హీరో సాయి దుర్గా తేజ్ ఆదివారం భేటి అయ్యారు. జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ మీటింగ్‌లో మంత్రి కొండా సురేఖతో పాటు కాంగ్రెస్ ఎంపీ చామాల కిరణ్‌కుమార్ రెడ్డి, కాంగ్రెస్ నేత రోహిన్ రెడ్డి వున్నారు. కాగా మొదట్నుంచీ సామాజిక స్పృహ వున్న హీరోల్లో సాయి దుర్గా తేజ్ ముందు వరుసలో వుంటారు. ఇటీవల 'సత్య' అనే సామాజిక సందేశం వున్న సినిమాతో దేశ సైనికుల త్యాగాలు, వారి కుటుంబ త్యాగాలు అందరికి తెలిసేలా చేసిన సాయి దుర్గా తేజ్ ప్రభుత్వం తరపున చెపట్టే రోడ్డు ప్రమాదాల నివారణ అవగాహన కార్యక్రమాల్లో కూడా పాల్గొనేవారు. తాజాగా తండ్రి, కూతురి మధ్య వున్న అనుబంధానికి మచ్చ తెచ్చేలా యూట్యూబ్‌లో ఓ వీడియోను కామెంట్ చేసిన వ్యవహారంలో యూట్యూబర్ ప్రణీత్ హనుమంతు నీచ బుద్ధిని సాయి దుర్గ తేజ్ సోషల్ మీడియా వేదికగా ప్రభుత్వం దృష్టికి తెచ్చిన సంగతి తెలిసిందే. కుటుంబ విలువలకు మచ్చ తేచ్చేలా ఫన్ పేరుతో చిన్న పిల్లలను ట్రోల్ చేస్తున్న, ప్రణీత్ హనుమంతు లాంటి వారిని కఠినంగా శిక్షించాలని ట్విట్ చేశారు సాయి దుర్గ తేజ్. దీనికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం భట్టి స్పందించగా, ప్రణీత్‌తో పాటు మరో ముగ్గురిని పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. అయితే ముఖ్యమంత్రితో పాటు తెలంగాణ ప్రభుత్వం సకాలంలో తన ట్విట్టకు స్పందించిన తీరుకు కృతజ్ఞతగా సాయి దుర్గ తేజ్ ఈ రోజు ముఖ్య మంత్రిని కలిసి తన అభినందనలు తెలియజేశారు.

కన్నప్పలో నాథనాథుడుగా
శరత్ కుమార్ ఉగ్రరూపం

డైనమిక్ హీరో విష్ణు మంచు 'కన్నప్ప' ప్రాజెక్ట్ మీద భారీ అంచనాలు ఏర్పడ్డాయి. రీసెంట్‌గా విడుదల చేసిన టీజర్‌తో కన్నప్ప మీద మరింత బజ్ ఏర్పడింది. సినిమాలోని యాక్షన్ సీక్వెన్స్, విజువల్స్ గురించి అందరూ మాట్లాడుకున్నారు. కన్నప్ప ఎప్పుడెప్పుడు వస్తుందా? అని ప్రేక్షకులంతా ఎదురుచూస్తున్నారు. ఈ మధ్యే కన్నప్ప వాడిన విల్లు విశేషాలు నెట్టింట్లో ట్రెండ్ అయ్యాయి.

తాజాగా కన్నప్ప చిత్రం నుంచి శరత్ కుమార్ పాత్రకు సంబంధించిన అప్డేట్ వచ్చింది.

శరత్ కుమార్ పుట్టిన రోజు సందర్భంగా నేడు ఆయన కారెక్టర్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఈ చిత్రంలో ఆయన నాథ నాథుడిగా కనిపించబోతున్నారు. తాజాగా రిలీజ్ చేసిన పోస్టర్‌లో ఆయన ఉగ్రరూపాన్ని మనం చూడొచ్చు. ఓ యోధుడిలా శరత్ కుమార్ కనిపిస్తున్నారు.

అవా ఎంటర్టైన్మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్ల మీద ఈ చిత్రాన్ని పద్మశ్రీ డా.మోహన్ బాబు నిర్మిస్తున్నారు. ఈ మూవీకి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు. స్టీఫెన్ దేవస్సీ సంగీతాన్ని అందిస్తున్నారు. విజువల్ ట్రీట్ ఇచ్చేలా, ఇండియన్ స్క్రీన్ మీద మునుపెన్నడూ చూడనటువంటి గ్రాండియర్‌తో కన్నప్ప చిత్రం రానుంది.

హైదరాబద్‌లో తొలిసారి దేవిశ్రీ ప్రసాద్ లైవ్ షో..

హైదరాబాద్ మహానగరంలో ప్రముఖ సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ లైవ్ షో పర్ఫార్మెన్స్ ఉంటుందని స్వయంగా ఆయనే ప్రకటించారు.

జూలై 14న రాక్‌స్టార్ డీఎస్‌పీ తన సోషల్ మీడియా ఖాతాలో భాగంగా హైదరాబాద్‌లో ప్రదర్శన ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. దేశవ్యాప్తంగా ఆయన మ్యూజిక్ ప్రదర్శనలు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. అందులో భాగంగా హైదరాబాద్ నుంచే ఈ వేడుక ప్రారంభం కానున్నట్లు తెలిపారు.

ఈ ప్రకటన చూసిన సంగీత ప్రియుల ఆనందానికి అవదులు లేవు. 25 సంవత్సరాలుగా తాను సంగీత ప్రపంచంలో ఎన్నో విజయాలు సాధించారు. అలాంటిది మొదటి సారి హైదరాబాద్‌లో డీఎస్‌పీ లైవ్ షో ఉంటుందంటే ఎలా ఉంటుందో అని అందరూ ఎంతో సంతోషంగా ఉన్నారు.

ఇన్నాళ్లు సినీ ప్రపంచంలో సంగీత రారాజుగా ఉన్నాడు. తెలుగు, తమిళ్, హిందీ ఇతర భాషాల్లో సైతం సంగీతం అందించి అందరినికి ఉర్రుతలూగించారు. ఇప్పుడు లైవ్ షో ద్వారా తన సొంత ప్రజల్ని, ఆయన్ని గుండెల్లో పెట్టుకున్న అభిమానులను అలరించాడానికి సిద్ధం అయ్యారు. కళ్లు మిర మిట్లు గొలిపై లైటింగ్, స్టేజ్ సెటప్, లైవ్ కంపోజిషన్‌లతో అద్యంతం అలరించ విధంగా ఈ వేడుక ఉండబోతోంది. సంగీత ప్రియులు అభిరుచికి తగ్గట్టు ఉండే వాతవరణంతో అందరిలో జోష్ నింపే మ్యూజిక్‌తో ఈ కాన్సెర్ట్ ఓ మరపురాని అనుభూతిగా చరిత్రలో మిగిలిపోనుంది.

దిబర్త్‌డే బాయ్ అందర్ని అలరిస్తుందనే నమ్మకం వుంది

నటుడిగా అన్ని తరహా పాత్రలు చేస్తూ నాకంటూ ఓ గుర్తింపు పొందాలి. సినిమా అంటే పిచ్చి, ప్రేమతో మంచి అవకాశాల కోసం వెయిట్ చేస్తున్నాను. ఇప్పుడు నటుడిగా మంచి సినిమాలు చేస్తున్నందుకు హ్యాపీగా వుంది అన్నారు బిగ్‌బాస్ ఫేం నటుడు రవికృష్ణ. విరూపాక్షతో మంచి గుర్తింపు పొందిన రవికృష్ణ నటిస్తున్నతాజా చిత్రం 'ది బర్త్‌డే బాయ్'.

రవికృష్ణ, సమీర్ మళ్లా, రాజీవ్‌కనకాల ముఖ్యపాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రంలో పలువురు నూతన నటీనటులు నటిస్తున్నారు.

ఈ చిత్రాన్ని బొమ్మ బొరుసా పతాకంపై ఐ.భరత్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి విస్కి దర్శకుడు. జూలై 19న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా రవికృష్ణ ఆదివారం పాత్రికేయులతో ముచ్చటించాడు.

ఈ చిత్రంలో మీకు అవకాశం ఎలా వచ్చింది?

విరూపాక్ష సమయంలోనే ఈ ఆఫర్ వచ్చింది. ఎన్ఆర్ఐ నిర్మాతలు ఒక ట్రూ ఇన్‌సిడెంట్‌తో ఈ సినిమా చేస్తున్నామని చెప్పారు. సాధారణంగా రియల్ ఇన్‌సిడెంట్‌తో రూపొందే కథలంటే నాకు చాలా ఇష్టం. అందుకే ఈ కథ విన్నాను. నచ్చింది. వెంటనే ఓకే చెప్పాను

ది బర్త్‌డే బాయ్ ఎలాంటి కథ?

పుట్టినరోజు నాడు జరిగిన ఓ ఇన్‌సిడెంట్‌తో ఓ స్నేహి తుడు చనిపోతాడు. అప్పటి నుండి ఆ సిట్యుయేషన్‌ను వాళ్లు ఎలా హ్యాండిల్ చేశారు అనేది కథ. వాళ్లు పోలీసుల నుండి ఎలా తప్పించుకున్నారు? ఒకవేళ అరెస్ట్ అయితే వాళ్లు ఈ కేసు నుండి ఎలా బయటపడ్డారు అనేది కథ. చాలా ఆసక్తికరంగా వుంటుంది.

ఈ చిత్రంలో మీ పాత్ర ఏమిటి?

ఈసినిమాలో ఐదుగురు స్నేహితులు వుంటారు. బర్త్‌డే బంప్స్ వాళ్ల అందులో ఒకతను చనిపోతాడు. అందులో ఒకతనికి సోదరుడు పాత్రలో నటిస్తున్నాను. నాది ఫుల్‌లెంగ్ పాత్ర ఇది.

ఈ సినిమాలో వున్న కొత్తదనం ఏమిటి?

ఇది కల్పిత కథ కాదు.రియల్ ఇన్‌సిడెంట్. ఇదొక ట్రూ ఎమోషన్, ట్రూ డ్రామా తప్పనిసరిగా ఇలాంటి కథలు ఆడియన్స్ థ్రిల్లింగ్‌గా వుంటాయి. సినిమా మొదలు నుండి చివరి వరకు చాలా గ్రిప్పింగ్‌గా వుంటుంది.

ఈ కథ మొత్తం యదార్థ ఘటన ఆధారంగా తయారు చేశారా? లేక ఫిక్షన్ యాడ్ చేశారా?

సినిమా మొత్తం రియల్ ఇన్‌సిండెంట్ ఆధారంగా దర్శకుడు తెరకెక్కించాడు. అయితే సినిమాలో మరింత ఆసక్తి కోసం, కథలో గ్రిప్పింగ్ కోసం కొంత ఫిక్షన్ డ్రామాను దర్శకుడు కలిపాడు. 48 గంటల్లో జరిగే కథ ఇది. తప్పకుండా ప్రతి సన్నివేశం నవ్విస్తూనే, ఉత్కంఠభరితంగా వుంటుంది.

ఇంతకు ముందు బుల్లితెరకు పరిమితమైన మీరు ఇప్పుడు వెండితెరపై బిజీ అవ్వడం పట్ల మీ ఫీలింగ్?

సినిమా నటించడం అనేది నా గోల్. మిడిల్ క్లాస్ ఫ్యామిలీ అవ్వడం వల్ల, ఏ అవకాశం వస్తే ఆ అవకాశం చేస్తూ వచ్చాను. బిగ్‌బాస్ అయినా, సీరియల్ అయినా అప్పటి పరిస్థితులను బట్టి చేసి చేశాను. ఎలా చేసినా.. ఏమీ చేసినా నా ఫైనల్ గోల్ సినిమాల్లో నటించడమే. బిగ్‌బాస్ తరువాత సినిమాలపై దృష్టి పెట్టాను. విరూపాక్ష తరువాత సినిమాల్లో మంచి అవకాశాలు వస్తున్నాయి.

విరూపాక్ష మీకు ఎలాంటి పేరు తెచ్చిపెట్టింది?

మంచి పాత్ర చేశాను అనుకున్నాను. ఇంత పేరు వస్తుందని అనుకోలేదు. 100 కోట్ల సినిమాలో నేను ఓ ముఖ్యపాత్రను చేయడం లక్కీగానే భావిస్తాను. విరూపాక్ష అవకాశం ఇచ్చిన దర్శకుడికి, హీరో సాయిదుర్గా తేజ్, సుకుమార్‌గారికి ప్రత్యే కంగా కృతజ్ఞతలు చెప్పాలి. విరూపాక్ష సినిమాలో నటిస్తున్న సమయంలో వచ్చిన ఆఫర్ ఇది. అడిషన్ ద్వారా దిబర్త్‌డే బాయ్ సినిమలో నన్ను సెలెక్ట్ చేసుకున్నారు.

నటుడిగా మీ గోల్ ఏమిటి?

సినిమా ప్రాసెస్ అనేది అంతా ఈజీ కాదు. కొంత టైమ్ పడుతుంది. సినిమా అంటే పిచ్చి, కాబట్టే చావైనా, బ్రతుకైనా ఇక్కడే కాబట్టి అవకాశాల కోసం వెయిట్ చేస్తాను. విరూపాక్షతో నటుడిగా ఒక మెట్టు ఎక్కాను అనుకుంటున్నాను. ఇలాగే నెమ్మదిగా మంచి పాత్రలు చేస్తూ నటుడిగా గుర్తింపు పొందాలి. నటుడిగా నేను చాలా నేర్చుకోవాలి.

"హాట్ స్పాట్" చిత్రం.. జూలై 17 విడుదలకు సిద్ధం

వినుత్నంగా ఉండే కథలను ప్రేక్షకులు ఆదరిస్తూనే ఉంటారు. కథలో కొత్తదనం, విభిన్నమైన మలుపులు ఉంటే ఆ సినిమాలను తెలుగు ప్రేక్షకులు విజయ తీరాలవైపు నడిపిస్తారు. ఇక తాజాగా ప్రేక్షకుల ముందుకు రాబోతున్న "హాట్ స్పాట్" చిత్రంలో అలాంటి కథాంశాలే ఉన్నాయి. నేటి తరాన్ని ఆలోచింపజేసేలా అద్భుతమైన కథతో పాటు ఒక కొత్త పాయింట్‌తో హాట్ స్పాట్ సినిమా తెరకెక్కింది. అంథాలజీ నేపథ్యంలో గతంలో చాలానే సినిమాలు వచ్చాయి. అవన్ని బాక్స్ ఆఫీస్ వద్ద మంచి విజయాన్ని అందుకున్నాయి. తాజాగా అదే అంథాలజీ నేపథ్యంలో ఈ కథ సాగుతుందని ట్రైలర్ చూస్తే అర్థం అవుతుంది. ఇంతవరకు ఏ ఎవరు టచ్ చేయని కోణాన్ని ఈ చిత్రంలో చూపించారు దర్శకుడు విష్ణేష్ కార్తీక్. ఇది కచ్చితంగా అందరి మనసులు దోచుకుంటుందని ప్రచార చిత్రాలు చూస్తే అర్థం అవుతుంది.

గౌరి కిషన్, అదిత్య భాస్కర్, కలై అరసన్, అమ్ము అభిరమి, స్యాండీ, సోఫియా, జనని, సుభాష్ తదితరులు ముఖ్య పాత్రల్లో నటించారు. విష్ణేష్ కార్తీక్ ఈ చిత్రానికి రచయితగా, దర్శకుడిగా పనిచేశారు. మోజ్విత్, మొవిహాన్ సమర్పణలో యాంట్స్ టూ ఎలిఫేంట్స్ సినిమాస్ & కో ప్రొడక్షన్‌లో అనీల్ రెడ్డి ఎం, ముని చంద్రా రెడ్డి యన్, ఇందు కుమార్ యం సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించారు.

సిద్ధార్థ్ 40- పవర్ ఫుల్ రోల్‌లో శరత్ కుమార్

హీరో సిద్ధార్థ్ తన 40వ సినిమా కోసం బ్లాక్ బస్టర్ టీంతో చేతులు కలిపారు. ఈ అప్ కమింగ్ ప్రాజెక్ట్ కు '8 తొట్టక్కల్' ఫేం శ్రీ గణేష్ దర్శకత్వం వహిస్తున్నారు. బ్లాక్ బస్టర్ హిట్ 'మావీరన్' నిర్మాత అరుణ్ విశ్వ, శాంతి టాకీస్ పై తెలుగు- తమిళ్‌లో ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు.

తాజాగా ఈ ప్రాజెక్ట్ నుంచి ఓ సర్ ప్రైజింగ్ అనౌన్స్ మెంట్స్ వచ్చింది. ఈ చిత్రంలో స్టార్ట్ యాక్టర్ శరత్ కుమార్ కీలక పాత్రలో నటిస్తున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. ఈ ఇద్దరి స్టార్స్ ని కలిసి తెరపై చూసేందుకు ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

సిద్ధార్థ్40 కోసం శ్రీ గణేష్ పవర్ ఫుల్ స్క్రిప్ట్‌ని సిద్ధం చేశారు. హై బడ్జెట్, టాప్ ప్రొడక్షన్ వాల్యూస్‌తో ఈ సినిమా రూపొందబోతోంది.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144